ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 08, మే 2024 16 పేజీలు





2 లో..

వర్షం ప్రభావంతో ఉపశమనం పొందిన ప్రజలు

ఉదయం ఎండ వేడిమి...

సాయంత్రం చల్లని వాతావరణం

# చల్లబడ్డ వాతావరణం

**కొత్తగూడెం, మే 7 - ప్రభాతవార్త :** "వర్షం కారణంగా జిల్లా వ్యాప్తంగా గత రెండు మూడు రోజులుగా వాతావరణం చల్లబడింది... మరో రెండు రోజుల పాటు తుఫాన్ తీవ్రత ఉండటంతో జిల్లా వాసులు కొంత ఉపశమనం, ఊరట చెందుతున్నారు. ఉదయం వేళలో ఉక్కపోత, సాయంత్రం వేళలో వాతావరణం చల్లబడటంతో జనం ఉబ్బరీతతో ఇబ్బందులు పడినా కానీ సాయంత్రం వేళల్లో వాతావరణంలో వచ్చిన మార్పులతో చల్లదనాన్ని ఆస్వాదిస్తున్నారు. అసలైతే వేసవి కాలంలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వాతావరణం వేడిగా ఉండటం, వడగాల్పులు రావడంతో ప్రజలు ఇళ్లల్లో ఉండలేక చెట్ల నీడను ఆశ్రయిస్తారు. అయితే ఈ ఏడాది ఎండలు విపరీతంగా ఉన్నా కానీ అదే స్థాయిలో వర్షం, వాతావరణం చల్లబడటంతో ఈ వారం రోజులుగా జిల్లా ప్రజలు ఒకింత ఊరట చెందుతున్నారనే చెప్పాలి.

# ఖమ్మంలో సినీ హీరో విక్టరీ వెంకటేష్ రోడ్‌షో



16 లో..

హస్తం గుర్తుకు ఓటు వేయండి

రఘురామిరెడ్డిని గెలిపించాలి

ఓటర్లకు పిలుపునిచ్చిన విక్టరీ వెంకటేష్

రోడ్‌షోకు విశేష స్పందన

రాముని సన్నిధిలో..

# ప్రజాస్వామ్యం ఎక్కడా..?

**భద్రాచలం, ప్రభాతవార్త :** రాముని సన్నిధి భద్రాచలం. ప్రజాస్వామ్యానికి పుణ్యక్షేత్రం నోచుకోవడం లేదు. ఇక్కడ స్పెషల్ ఆఫీసర్‌ల పాలననే కొనసాగుతోంది. ఈ పట్టణ ప్రజలు కేవలం ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలకు ఓటర్లుగానే ఉన్నారు. పాలకులు భద్రాచలాన్ని రెక్కలు తెంపిన పక్షిలా మార్చారు. ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉన్న పుణ్యక్షేత్రాన్ని విస్మరించడం శోచనీయం. గ్రామపంచాయతీ, మండల పరిషత్ ఎన్నికలు జరగకపోవడంతో భద్రాచలంలో ప్రజాస్వామ్యం పరిహాస్యమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అయిన ఈ సారి ఎన్నికలు జరగపాలని స్థానికుల నుంచి ప్రజాభిప్రాయం వ్యక్తం అవుతోంది.

జరగని గ్రామపంచాయతీ ఎన్నికలు

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సైతం

ఎమ్మెల్యే, ఎంపీలకు ఓటర్లుగానే స్థానికులు

స్పెషల్ ఆఫీసర్ పాలనలోనే భద్రాచలం

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా ఎన్నికలు జరిగేనా ?

2వ పేజీలో...





2 లో..

# పాపం టీడీపీ

అక్కడ బిజెపితో ఇక్కడ కాంగ్రెస్‌తో

తెలంగాణలో ఇక ఇంతేసంగతులా

కష్టించిన ఆశావహులకు మొండి చేయేనా..?

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** దేశంలో బిజెపి-కాంగ్రెస్‌లు ఎన్నడూ కలవని రాజకీయ ప్రత్యర్థులనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అలాంటి పరిస్థితుల్లో అశ్వారావుపేట పార్లమెంట్ ఎన్నికల రాజకీయాలు జాతీయస్థాయి పోకడలకు విరుద్ధంగా మారడం చర్చనీయాంశం. ఈమాట ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే.,ఈ సిగ్మెంట్ తెలుగుదేశం పార్టీ అధికార కాంగ్రెస్‌కి మరోసారి మద్దతు ప్రకటించింది. నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామి మంగళవారం నాడు స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. అశ్వారావుపేట పట్టణానికి కేవలం నాలుగేనాల్గు కిలోమీటర్ల దూరంలో ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు జరుగుతున్నాయి. అక్కడ ఈ టిడిపి భారతీయ జనతా పార్టీతో పొత్తులో ఉన్నది. మరి ఇక్కడేమో బిజెపికి ఏమాత్రం గిట్టని కాంగ్రెస్‌తో జతకట్టి తిరుగుతున్నది. నిజంగా విచిత్రంగా లేదూ. ఎక్కడి అవసరాలు అక్కడ ఉండటంవల్ల నాయకులు సర్దుకుపోవచ్చు. కానీ సగటు కార్యకర్తతో పాటు సామాన్యులు కూడా ఈ వింతల పట్ల నొసలు చిట్లిస్తున్నారు. సరే ఈ విషయాన్ని కాస్త పక్కన పెడితే ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లోనూ టిడిపి తన అబ్యర్థులను ఎక్కడా నిలబెట్టలేదు. అందువల్ల తెలంగాణాలో కాంగ్రెస్‌తో ఇది పొత్తు పెట్టుకున్నదని అనడానికి అవకాశం లేదు. "కానీ పారేసిందనే" అపప్రదని సగౌరవంగా భరించాల్సిందే.



16వ పేజీలో...

# పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన పూర్తి చేయాలి

రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

# పాపం టీడీపీ

(మొదటి పేజీ తరువాయి..)

సందర్భం వచ్చింది కాబట్టి ఇక్కడే మరో మాట చెప్పాలి. 2018 ఎన్నికల్లో తెలుగుదేశం అబ్యర్థి మెచ్చా.నాగేశ్వరరావుకి కాంగ్రెస్ బాసటగా నిలిచి గెలిపించింది కాబట్టి, ఈ రుణం తీర్చుకోవడానికి 2023లో టిడిపి కాంగ్రెస్‌కి చేయందించిందని సరిపెట్టుకున్నా.,సరిగ్గా ఇక్కడే టిడిపి శ్రమజీవులకు మింగుడుపడని అంశం వేధించక తప్పదు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా తెలుగుదేశం పార్లమెంట్ ఎన్నికల్లో నిలబడలేదు. మొన్నటి అసెంబ్లీలోనూ ఇదే వరస. ఈ పర్యవసానాలు సూచిస్తున్నదేమిటి. భవిష్యత్తుల్లో మరెప్పుడూ దేశం పార్టీ తెలంగాణా గడ్డమీద పోటీకి నిలవలేదనే కదా. ఇంత గ్యార ంటీగా మీరెలా జోస్యం చెబుతారనే ప్రశ్న ఆ వర్గాలనుంచి వస్తుంది. సహజమే. కానీ వీళ్ళు గమనించాల్సిందేమంటే.,ఇప్పటికి ఐదేళ్ళుగా ఈ రాష్ట్రంలో లేదా అశ్వారావుపేట నియోజకవర్గంలో టిడిపి అనేది పోటీలో లేనప్పుడు క్యాడర్ నిర్వీర్యంకాకుండా ఉటుందా అనేది ఆలోచించాలి. నిలబడి కలబడి ఓడినా ఫర్వాలేదు. అసలు బరిలో లేకుండా అస్త్రసన్యాసం చేసేస్తే, కార్యకర్తలెందుకు వీళ్లకోసం కాచుక్కూర్చుంటారు. ఒకవేళ మరోరోజు జూలువిదిల్చి ఎన్నికల రణరంగంలోకి పార్టీ వద్దామనుకున్నా అప్పటికి అంతా చల్లబడిపోతుంది. ఇంకో ఆసక్తికర అంశాని ్న గుర్తుచేయాలి. 2023 ఎన్నికల్లో అశ్వారావుపేట కాంగ్రెస్‌కి టిడిపి నుంచి ఆ పార్టీ ఇంచార్జి కట్రం స్వామి తన అనుచరగణంతో సాయం చేశారు. ప్రభుత్వం వచ్చింది.,ఎంఎల్ఎ కూడా గెలిచారు. ఆ తర్వాతి రోజుల్లో కట్రం స్వామి తనను నమ్ముకున్న ఓటర్లు లేదా కార్యకర్తల అవసరాలు తీర్చడానికి తాను తెలుగుదేశం వాదిగానే శ్రమించడాన్ని మనం చూశాం. అంటే కాంగ్రెస్‌లో విలీనం అవడానికి ఆ క్యాడర్ ఇష్టపడలేదనే కదా. సహజంగా వీళ్ళు ప్రత్యేకంగానే ఉండాలనుకుంటారు. ఇదంతా ఎందుకు చెప్పాలి వస్తున్నదంటే.,రాబోయే రోజుల్లో కూడా టిడిపి పోటీలో లేకుండా పోతే.,మరి ఆ పరిస్థితుల్లో ఈ క్యాడర్ కాంగ్రెస్‌లో ఇమడగలదా అనేది చూసుకోవాలి. ఇప్పటికే అధికార కాంగ్రెస్‌లో కార్యకర్తల లోడ్ విపరీతంగా ఉంది. మళ్ళీ ఈ కొత్త తలనొప్పులను భరించే స్థితి కూడా అక్కడ లేదు. అందువల్ల అశ్వారావుపేట నియోజకవర్గ టిడిపి భవిష్యత్తేంటనేదానిపై సర్వత్రా ఆసక్తికర చర్చ నడుస్తున్నది. చివరిగా మరో మాట. 2009లో అశ్వారావుపేట నియోజకవర్గమైంది. ఆనాటి ఎన్నికల్లో తెలుగుదేశం మద్దతుతో నిలబడ్డ సిపిఎం అబ్యర్థి పాయం.వెంకయ్యకి 41వేల076 ఓట్లు, అలానే 2014లో టిడిపి నుంచి పోటీచేసిన మెచ్చా.నాగేశ్వరరావుకి 48వేల616 ఓట్లు, 2018లో ఇదే అబ్యర్థికి ఇదే పార్టీకి కాంగ్రెస్ సాయంతో 61124 ఓట్లు, ఈ సిగ్మెంట్‌లో దక్కాయి. అంటే తెలుగుదేశం ప్రాభవం ఎంతగా ఉన్నదో చూడవచ్చు. ఎన్నికల్లో పోటీ చేయకుండా వాళ్ళకీ వీళ్లకీ సాయపడుతూ వీళ్ళు మాత్రం పోటీలో లేకుండా పోతే చివరికి ఏ తీరాలకు చేరుతుందో ఆలోచించుకోవాలి. పాపం తెలుగుదేశం.



# కన్నులపండువగా రామయ్య కల్యాణం

భద్రాచలంకల్చురల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా సాగింది. ఉద యమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వ్చ ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# రాముని సన్నిధిలో ... ప్రజాస్వామ్యం ఎక్కడా ..?

(మొదటి పేజీ తరువాయి..)

### జరగని గ్రామపంచాయతీ ఎన్నికలు

భద్రాచలం పట్టణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిలిచిపోయాయి. 2013 నుంచి 2018 వరకు పంచాయతీ పాలన కొనసాగినప్పటికి అనంతరం గత పంచాయతీ ఎన్నికల్లో భద్రాచలానికి ఎన్నికలు జరపలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదిత మున్సిపాలిటీగా ఉంచడంతో ఆ సమయంలో మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతాయని అందరూ భావించారు. అదీ సాధ్యం కాలేదు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ చివరి కాలంలో భద్రాచలాన్ని మూడు పంచాయతీలుగా విభజిస్తూ జీవో విడుదల చేశారు. ఆ సమయంలో స్థానికుల నుంచి పట్టణాన్ని విభజితం చేయడంపై వ్యతిరేకత వచ్చింది. మేజర్ గ్రామపంచాయతీగానే ఉంచి ఎన్నికలు జరిపించాలని దాదాపు బీఆర్ఎస్ తప్ప అన్ని పార్టీలు డిమాండ్ చేశారు. చివరకు ఈ మూడు పంచాయతీల వ్యవహారం అటకెక్కింది. ఇదిలా ఉండగా .. భద్రాచలం మండల పరిషత్ ఎన్నికలు కూడా గత కొన్ని సంవత్సరాలుగా జరగడం లేదు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు సైతం నిలిచిపోవడంతో ప్రజాస్వామ్యమే ఇక్కడ లేని పరిస్థితి ఏర్పడింది. గ్రామపంచాయతీ, మండల పరిషత్‌లో స్పెషల్ ఆఫీసర్‌ల పాలననే కొనసాగుతోంది. దీంతో అనేక సమస్యలు వచ్చిపడుతున్నాయి. ప్రజలు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలే తెలియని పరిస్థితి దాపురించింది. భద్రాచలం గ్రామపంచాయతీకి ఐటిడిఏ పీవో స్పెషల్ ఆఫీసర్‌గా ఉండగా, మండల పరిషత్ కార్యాలయానికి డిప్యూటీ సీఈవో స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీ వ్యవహారాన్ని పూర్తి స్థాయిలో తేల్చకుండా గత ప్రభుత్వం అలాగే విడిచిపెట్టింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఇకనైనా భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ, మండల పరిషత్‌కు ఎన్నికలు జరపాలని స్థానికులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం గ్రామపంచాయతీ గడిచిన 50 ఏండ్లలో కేవలం పదేండ్లు మాత్రమే ఇక్కడ ప్రజాప్రతినిధి వ్యవస్థ సాగింది. ఆనాడు భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా కురిచేటి పాండురంగారావు పనిచేయగా, చివరిగా భూక్య శ్వేత సర్పంచ్‌గా పనిచేసింది. అనంతరం ఎన్నికలు జరగలేదు.

### –భద్రాచలంపై దృష్టి సారించాలి

దక్షిణ అయోధ్యగా భావిస్తున్న భద్రాచలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. గతంలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్న ఈ పుణ్యక్షేత్రాన్ని గత పాలకులు ముక్కలు చేయడం జరిగింది. భద్రాచలం పట్టణం తప్ప మండలం అంతా ఆంధ్రాలో కలిపి వేశారు. భద్రాచలానికి చెందిన ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం తదితన గ్రామపంచాయతీలను భద్రాచలంలో కలపాలని స్థానికులు పెద్ద ఎత్తున పోరాటం చేశారు. కానీ అది నేటికి ఫలించలేదు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ ఎంపీ ఎన్నికల సమయంలో తమ పార్టీ మ్యానిఫెస్టోలో ఈ ఐదు పంచాయతీల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చింది. కేంద్రంలో తమ ప్రభుత్వం వస్తే తప్పకుండా ఈ ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలుపుతామని ప్రకటించింది. బీజేపీ ఈ విషయంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ ఐదు గ్రామపంచాయతీలు కనీసం భద్రాచలంలో కలిస్తే పూర్వవైభవం పుణ్యక్షేత్రానికి వస్తుంది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో భద్రాద్రి అభివృద్ధికి రూ.100 కోట్లు, పట్టణ రక్షణకు రూ.1000కోట్లు ఇస్తామని నాటి సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయం విదితమే. కరకట్టకు మాత్రం కొంత నిదులు గత ప్రభుత్వం కేటాయించింది. అయితే ఇటీవల కాలంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాచలం వచ్చిన సందర్భంగా పుణ్యక్షేత్ర ప్రగతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఏ అభివృద్ధి చేపట్టాలన్నా ఇక్కడ స్థల సమస్య ఆటంకంగా ఉంది. ఈ క్రమంలో ఈ ఐదు పంచాయతీలు భద్రాచలంలో కలిస్తే స్థల సమస్య పోయి పుణ్యక్షేత్ర ప్రగతి సాధ్యమవుతోందని స్థానికులు విశ్వసిస్తున్నారు. ఏ ప్రభుత్వం కేంద్రంలోకి అధికారంలోకి వచ్చినా ఈ ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంలోకి తీసుకు రావాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు. దీంతో పాటు భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీకి మండల పరిషత్‌కు తక్షణమే ఎన్నికలు జరపాలని స్థానిక ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. అయితే భద్రాచలంలో గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే కసరత్తులు ప్రారంభించినట్లు విశ్వసనీయ సమాచారం. తప్పకుండా ఈ సారి ఎన్నికలు జరుగుతాయని తెలుస్తోంది.

# చల్లబడ్డ వాతావరణం

(మొదటి పేజీ తరువాయి..)

### – జోరందుకున్న వ్యాపారాలు...

ఎండ వేడిమి కారణంగా ప్రజలు బయటికి వచ్చేందుకు జంకుతుండటంతో చిరు వ్యాపారులతో పాటు వస్త్ర దుకాణాలు, ఇతర షాపుల యజమానులు గిరాకీలు లేక నిరాశ చెందుతున్నారు. అయితే ఈ వారం రోజులుగా వాతావరణం చల్లబడటంతో ప్రజలు షాపింగ్‌లు, ఇతర వస్తు సామాగ్రి కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. ఎండ వేడిమి లేకుండా కూల్‌కూల్ వాతావరణం ఉండటంతో చిన్నాపెద్దా అంతా కలిసి షాపింగ్‌లకు వస్తున్నారు. అదే విధంగా శీతల పానీయాలు, ఫాస్ట్‌ఫుడ్‌తో పాటు హోటళ్లలో ప్రజలు భారీగానే ఎగబడుతున్నారు.

### – ఉదయం ఎండ వేడిమి... సాయంత్రం చల్లని వాతావరణం

ప్రతీ ఏడాది కంటే ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువ ఉండటం, 40 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జనం బెంబేలెత్తిపోయారు. అయితే వాతావరణ శాఖ కూడా ప్రజలకు సూచనలు చేసింది. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండనుందని ముందుగా హెచ్చరికలు జారీ చేయడంతో జనం ఎండల నుంచి కాపాడుకునేందుకు జంకుతున్న తరుణంలో తుఫాన్ కారణంగా వాతావరణం చల్లబడటంతో ప్రజలు మరింత ఉపశమనం పొందారు. ఉక్కపోతతో ఇబ్బందులు పడిన జనం సాయంత్రం వేళల్లో ఉపశమనం పొందుతున్నారు. అయితే వర్షంతో పాటు ఈదురు గాలులు బలంగా వీచడంతో చెట్లకొమ్మలు విరిగి పడటం, విద్యుత్ స్తంభాలు తెగిపడటంతో చాలా వరకు గ్రామాలు అంధకారం అలముకున్నాయి. అయితే విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ పునరుద్దరణ పనులు చేపట్టి వెంటనే ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాను అందిస్తున్నారు.

# రిజర్వేషన్ల పేరుతో రాజకీయాలు చేయడం మంచిది కాదు

## విలేకరుల సమావేశంలో రవి రాథోడ్

ఖమ్మం, మే 7, ప్రభాతవార్త:

రిజర్వేషన్ల ప్రాతిపదికన యధాతదంగా కొనసాగుతుందని కొన్ని పార్టీలు రిజర్వేషన్లపై తప్పులు ప్రచారం నిర్వహిస్తున్నాయని ఇది ప్రజలను గందరగోళానికి గురిచేసి రాజకీయ లబ్ది పొందడానికి ప్రయత్నం




చేస్తున్నారని భారతీయ జనతాపార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్, రాష్ట్ర నాయకులు కృష్ణ రాథోడ్‌లు అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగం ద్వారానే దేశంలో మోడీ ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగుతోందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ మోహన్, జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి అజ్మీరా వీరునాయక్, బిజేపి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంధులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**అన్ని కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన**
**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు**

ప్రభాతవార్త, సూర్యాపేట:అంధులు కూడ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని (ఎఫ్11) కాన్ఫరెన్స్ హాల్లో ఓటు వినియోగం పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13 తేదీన జరిగే ఓటింగ్ సందర్భంగా అంధులకు జిల్లా వ్యాప్తంగా ఓటును వినియోగించుకునేలా ప్రతి పోలింగ్ కేంద్రంలో బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ పేపర్ అలాగే ఈవీఎం మిషన్ పై కూడా బ్రెయిలీ లిపి ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. జిల్లాలో అంధులు, దివ్యాంగులు అందరు తమ యొక్క ఓటు హక్కును నూరు శాతం వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో అంధులు 2193 మంది ఉన్నారని ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించేలా అన్ని కేంద్రాల్లో సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. జిల్లాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో దివ్యాంగులు 96.51 శాతం, ఒక్క తుంగతుర్తి నియోజకవర్గంలో 98.21 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. స్వీప్ కార్యాచరణలో భాగంగా అంధులు మరియు వికలాంగులు అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. దివ్యాంగులకి ప్రభుత్వం ఉచిత రవాణా, వికలాంగులకి (అంధులకి) పోలింగ్ బూత్ వద్ద వీరికి సహాయపడేలా వాలంటీర్లు నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వి.వెంకటరమణ, బ్రెయిలీ లిపి ట్రైనర్ శ్రీనివాస్, సీడీపీఓలు, కిరణ్మయి, శ్రీవాణి, సాయిగీత, పారిజాత, రూప, హేమ, అంధుల సంక్షేమ ప్రెసిడెంట్ వెంకటయ్య, ఉపేంద్ర జిల్లాలోని అంధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేయడం మన ప్రాథమిక బాధ్యత



**ఎన్నికల రిటర్నింగ్ అధికారి**
**హనుమంతు కే.జెండగే**

భువనగిరి ప్రభాతవార్త: ఓటు వేయడం మన ప్రాథమిక బాధ్యత అని, మే 13న పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాల్లో యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటరు చైతన్యం కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.. ఓటు వేయడం మన ప్రాథమిక బాధ్యత, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజున అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. ఎన్నికల కమిషన్ సూచించిన 12 రకాల గుర్తింపు కార్డులు అంటే ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఫోటోతో కూడిన బ్యాంక్ పాస్ బుక్, పోస్టాఫీసు పాస్ బుక్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పబ్లిక్ సెక్టార్లలో పనిచేసే ఉద్యోగి గుర్తింపు కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ బుక్, ఆర్‌జిఐ, ఎన్‌పిఆర్ క్రింద పంపిణీ చేసిన స్మార్ట్ కార్డు, ఎంపీలు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సీలకు అధికారికంగా విడుదల చేసిన గుర్తింపు కార్డులు పోలింగ్ కేంద్రంలో చూపించి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. సలహాలు, సూచనల కోసం ఓటరు సహాయ కేంద్రం టోల్ ఫ్రీ నెంబరు 1950 వినియోగించు కోవాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 13వ తేదీ పోలింగ్ రోజున ఒక గంట ఎన్నికల సమయాన్ని పొడిగించిందని ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ సమయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ ప్రచార కార్యక్రమాల నోడల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, వివిధ విభాగాల నోడల్ అధికారులు, యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శివలింగం, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



# యాదాద్రిలో భారీ ఈదర గాలులతో కూడిన వర్షం



యాదగిరిగుట్ట ప్రభాతవార్త: ఈదరగాలుల ప్రభావంతో కొండపైన డాల్మెటీ హాల్ పరిధిలో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు ఎగిరి పడడంతో ఆలయ ప్రాంతంలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలపై పడి సుమారు కొన్ని ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయి.. యాదాద్రిలో ఈదర గాలుల బీభత్సానికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ పరిధిలో ఏర్పాటు చేసిన చలవ పందిర్లు రేకులు ఒక్కసారిగా కుప్పకూలాయి. భారీ ఈదరగాలుల ప్రభావానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఎస్పీఎఫ్ సిబ్బంది భక్తులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు పంపిస్తూ స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాటు చేశారు. ఈదరగాలుల ప్రభావంతో చలవ పందిర్లపై ఏర్పాటు చేసిన తడకలు, రేకులు గాలిలో తేలుతూ కుప్పకూలాయి. అప్రమత్తమైన అధికారులు ప్రమాదాలు జరగకుండా భక్తులను సురక్షితమైన ప్రాంతాలకు పంపిస్తూ స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాటు చేశారు... కాగా ఈదరగాలుల ప్రభావానికి కొండపైన బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫ్యాన్లు వంగిపోయాయి. శివాలయం ప్రాంతంలో ఏర్పాటు చేసిన చలువ పందిర్లు కూలిపోయాయి. డాల్మెంటరీ హాల్ నూతనంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు కూలిపోయింది. ఆలయ పురవీధులలో ఏర్పాటు చేసిన చలువ పందిర్లు కుప్పకూలాయి. ఈ వర్షా ప్రభావంతో భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆలయ అధికారులు భక్తులని అప్రమత్తం చేశారు.



## నేరాలు-దారుణాలు

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పరిచయ కార్యక్రమం

ఖమ్మం లీగల్, మే 7, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్, మరోక న్యాయాధికారి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.వి.చంద్రశేఖర్‌రావుల పరిచయ కార్యక్రమంను జిల్లా బార్ అసోసియేషన్ హల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయవాదుల కేసుల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతనిప్పు వెంకట్, కార్యవర్గం,బార్ కౌన్సిల్‌సభ్యుడు కొల్లి సత్యనారాయణ, న్యాయవాదుల సంక్షేమ సంఘం కార్యవర్గం పలువురు సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

### టాస్క్‌ఫోర్స్ తనిఖీలో నగదు సీజ్

క్రైం ఖమ్మం, మే 7, ప్రభాతవార్త: ఎన్నికల కోడ్ నేపథ్యంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వహించిన దాడుల్లో సుమారు రూ.25లక్షల నగదు సీజ్ చేసిన సంఘటన ఇది. ఖమ్మం పట్టణ మూడవ బ్లాక్ ఇన్‌స్పెక్టర్ రమేష్ కథనం ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళి నేపథ్యంలో సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న అట్టి నగదును పోలీసులు పట్టుకున్నారు. నర్తకి రోడ్డులో వ్యాపారస్తులు భాస్కర్‌రావు, సురేష్, కౌశిక్ ముగ్గురు వ్యక్తుల నుంచి ఈ నగదును పట్టుకొని స్వాదీనం చేసుకున్నామని తెలిపారు.

### డ్రైవర్ బలవన్మరణంపై కేసు నమోదు

క్రైం ఖమ్మం, మే 7, ప్రభాతవార్త: తరుచూ మద్యం తాగి భార్యభర్తలతో గొడవ పడుతూ ఇంటిలోని కిటికికి ఉరి వేసుకొని ఓ కారు డ్రైవర్ బలవన్మరణం పాల్పడిన సంఘటనపై ఖమ్మం మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా గార్ల మండలం పుట్టకోట వీధికి చెందిన సంపత్‌కుమార్ (41) ఖమ్మం నగరంలోని ప్రకాష్‌నగర్‌లో నివసిస్తూ కారుడ్రైవర్‌గా పనిచేస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రమేష్ తెలిపారు.

### అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి



క్రైం ఖమ్మం, మే 7, ప్రభాతవార్త: అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మున్నూరు కాపు సంఘం నాయకుడు కూరాకుల శేషగిరిరావు మంగళవారం మృతి చెందారు. ఖమ్మం నగరంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ ప్రక్కన నివశిస్తున్న ఆయన స్వగృహాన్ని రాష్ట్ర జిల్లా నాయకులు, జర్నలిస్టు సంఘాలు, పెద్ద ఎత్తున తరలివచ్చి మృతదేహంపై పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మరణవార్త తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, శెట్టి రంగారావు, టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, నాయకులు పసుపులేటి దేవేందర్, పొదిల రవికుమార్, పాల్వంచ ధర్మనాయుడు, పసుపులేటి దాసరయ్య, కూరాకుల జనార్దన్, పసుపులేటి వెంకట్, చెరుకూరి జనార్దన్, కూరాకుల గోపి, పసుపులేటి వెంకటేశ్వరరావు, ఉద్యోగ సంఘాల నాయకులు విశ్రాంత ఉద్యోగులు వద్దె గౌరయ్య, శాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## కోరి కొలిస్తే కోరిక తీరినట్లే ...!

**-అద్భుత లీలలు చూపుతున్న కల్పవృక్ష నారసింహసాలగ్రామమూర్తి**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాద్రి దివ్య క్షేత్రంలో కొలువై ఉన్న కల్పవక్ష నారసింహస్వామి వారి దర్శనం కొరకు ప్రతినిత్యం సుదూర ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుంది. స్వామివారికి ప్రతి మంగళశారం, శనివారం రోజులలో విశేష అభిషేకాలు జరుగుతుండడంతో భక్తులు అధిక సంఖ్యలో భద్రాచలం వచ్చి స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. అదేవిదంగా మంగళవారం స్వామి వారికి జరిగే విశేష తిరుమంజన కార్యక్రమాన్ని పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అంతేకాకుండా ఇక్కడ స్వామి వారికి అనేక పేర్లు ఉన్నాయని, ఒక్కొక్కరు ఒక్కొక్క పేరుతో పిలుచుకుంటారని ఆశ్రమం నిర్వహకుడు డా.కృష్ణచైతన్యస్వామి అన్నారు. సంతాన దేవుడిగా, ఆరోగ్య ప్రధాతగా, విద్యాదేవుడిగా, ఉద్యోగాలు ఇచ్చే ఇలవేల్పుగా స్వామి వారిని పిలుస్తూ తరిస్తున్న భక్తులు ఎందరో ఉన్నారని, అలాగే ప్రతినిత్యం స్వామివారికి ముడుపులు కట్టి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్నదని తెలియజేశారు. ఇక్కడ కోరి ముడుపు కడితే అనతికాలంలోనే ఆ కోరికలు తీరడంతో ప్రతి నిత్యం ఇసుకేస్తే రాలని జనం స్వామివారిని దర్శించడం జరుగుతున్నందని అన్నారు. అలాగే క్షేత్ర విశేషాలను తెలియజేస్తూ గోవుని గోవిందున్ని ఏకకాలంలో దర్శించడమే ఈ క్షేత్ర విశిష్టత అని, ఇక్కడ తీర్థం తీసుకుంటే ప్రతినిత్యం స్వామి వారి దర్శనం కొరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా నిత్యం ఉచితంగా అన్నప్రసాదాన్ని అందిస్తున్నామని అన్నారు. నరసింహస్వామి అంటేనే భక్తుల కోసం అవతరించిన అవతారమని ప్రహ్లాదుని భక్తిని మెచ్చి వచ్చిన అవతారమే నృసింహ అవతారమని అన్నారు. అలాగే అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ స్వామి వారిని దర్శించి తరించాలని అన్నారు.

## తునికాకు గిట్టుబాటు ధర కల్పించాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మే నెల వచ్చిందంటే ఆదివాసీ అడవిబిడ్డలు తునికాకు సేకరించడం ద్వారా కొంత ఆదాయం సమకూర్చుకుంటారని, వారి శ్రమకు తగినట్లగా న్యాయమైన గిట్టుబాటు ధరను కల్పించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డి.పున్నంచంద్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. తునికాకు కోయడం ప్రాణాలతో చెలగాటమాడటమేనని, అయినా బతుకుదెరువు కోసం తునికాకు సేకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తునికాకు కట్టకు కనీసం రూ.5లకు మద్దతు ధర పెంచాలని, ఆకు సేకరనలో మరణించిన వారికి రూ.5లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షలు చెల్లించే విధానం అమలుచేయాలని, పెండింగ్ బోనస్ పైకం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## భద్రాద్రిలో 100 కేజీల గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలంలో 100 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రహిమున్నీసా బేగం తెలిపారు. సోమవారం భద్రాచలం పట్టణంలోని కూనవరం సరిహద్దు చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒడిస్సా నుంచి కారులో తరలిస్తున్న 100 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు వెల్లడించారు. దీని విలువ రూ.25లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.



## విద్యుత్ పునఃరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు

**-ప్రతి సర్కిల్‌లో 24 గంటలు పర్యవేక్షణ**

**-ఎంతటి విపత్కర పరిస్థితైనా ఎదుర్కోవడానికి విద్యుత్ శాఖ సిద్ధం**

**-విద్యుత్ శాఖ డీఈ జీవన్‌కుమార్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



గత వారం రోజులుగా వస్తున్న ఈదురుగాలులకు, ఇటీవల కురిసిన అకాల వర్షం కారణంగా విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్‌లు నేలకొరిగాయని దీంతో పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయి నందున యుద్ధప్రాతిపదికన సత్వర చర్యలు తీసుకుంటూ వెంటనే విద్యుత్ పునఃరుద్దరణకు కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ భద్రాచలం డివిజనల్ ఇంజనీర్ కే.జీవన్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన భద్రాచలం, బూర్గంపహాడ్, సారపాక, మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం, చర్ల, దుమ్ముగూడెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునఃరుద్దరించామని అన్నారు. మిగతా చోట్ల సాధ్యమైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునఃరుద్దరిస్తామని పేర్కొన్నారు. అకాల వర్షం, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లిందని, దాదాపు 88 స్థంబాలు, 11 నియంత్రికలు నేలకొరిగాయని అన్నారు. అయినా విద్యుత్ సరఫరా పునఃరుద్దరించడానికి విద్యుత్ శాఖ సిబ్బంది అహర్నిశలు పనిలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. ప్రతి సర్కిల్ పరిధిలో కంట్రోల్ రూమ్ నెంబర్ 7901628365లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 24/7 పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు. ఎటువంటి విద్యుత్ సంబంధిత సమస్యలకైన ఈ నెంబర్‌ను సంప్రదించవచ్చునని సూచించారు. విద్యుత్ సరఫరా పునఃరుద్దరించడానికి సెక్షన్‌ల పరంగా మెన్, మెటీరియల్ ఏజెన్సీలతో సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వినియోగదారులకు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా అందించడానికి నిరంతరం సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.

## విద్యారంగ డిమాండ్లను మ్యానిఫెస్టోలలో చేర్చాలి

**-మునిగడప రామాచారి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

పీపు ల్స్ మ్యానిఫెస్టోలోని విద్యారంగ డిమాండ్లను రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోలలో చేర్చాలని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా నాయకుడు మునిగడప రామాచారి మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా పలు రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నూతన విద్యావిధానం అయిన 2020, జాతీయ పాఠ్య ప్రణాళిక ఫ్రేమ్ వర్క్ -2023లను రద్దు చేయాలని, విద్యా వ్యాపారీకరణ, కార్పొరేటీకరణ, కేంద్రీకరణను, హిందూత్వీకరణను వెంటనే ఆపివేయాలని కోరారు. కేంద్ర బడ్జెట్‌లో కనీసం 15 శాతం విద్యకు కేటాయించాలని, విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాలోకి తీసుకోవాలని, ఎఫ్‌వైయూపీ, ఎస్‌యూఈటీ, నీట్, జేఈఈ, ఇతర కేంద్రీకృత పరీక్షలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలని, విదేశీ విశ్వవిద్యాలయాలను దేశంలోనికి అనుమతించవద్దని, చరిత్రను వక్రీకరించడం వెంటనేనిలిపివేయాలని, జ్యోతిష్యం, భూతవైద్యం వంటి అశాస్త్రీయ కోర్సులను ప్రవేశపెట్టడం మానుకోవాలని అన్నారు. విద్యా సంస్థలలో సామాజిక వివక్షతను తొలగించడానికి న్యాయపరమైన అధికారాలు ఉన్న జీఎస్‌సీఏఎస్‌హెచ్ లాంటి కమిటీ వలె రోహిత్ చట్టాన్ని తీసుకురావాలని, కే.జీ నుంచి పీజీ వరకు అందరికి సమానమైన నాణ్యమైన ఉచిత, లౌకిక విద్య కోసం పూర్తిగా ప్రభుత్వ నిధులతో కూడిన ఉమ్మడి విద్యా వ్యవస్థను ఏర్పాటు చేయాలని, విద్యాసంస్థలలో అలహాబాద్ హై కోర్టు తీర్పును అమలు చేయాలని, క్యాంపస్ ప్రజాస్వామ్యం, విద్యాసంస్థల స్వయంప్రతిపత్తిని మరియు భావ ప్రకటన స్వేచ్ఛను పునరుద్దరించాలని, ప్రతి కళాశాల, విశ్వవిద్యాలయంలో విద్యార్ది సంఘానికి ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

## మే 15లోపు పాఠశాలల్లో మరమ్మత్తు పనులు పూర్తి కావాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా మైనర్ రిపేర్లు మే 15 నాటికి 90 శాతం పనులు పూర్తి అయ్యేలా సంబంధిత స్పెషల్ ఆఫీసర్‌లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని స్పెషల్ ఆఫీసర్‌లతో వీడియో కాన్ఫరెన్స్, అందుబాటులో ఉన్న స్పెషలాఫీసర్లతో పాఠశాలలో మౌళిక వసతులు ఎంత వరకు పూర్తి అయ్యాయి .. ఇంకా ఎంత చేయాల్సి ఉన్నది అనే అంశాలను ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ .., ప్రతి ఆశ్రమ, వసతి గృహాలలో విద్యార్థిని, విద్యార్థులందరూ బెడ్లపైన పడుకోవాలని, పాఠశాల గదిలో గాలి, వెలుతూరు తప్పనిసరిగా వచ్చేలా ఏర్పాట్లు చేయాలని ప్రతి పాఠశాల వసతి గృహం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, కొన్ని పాఠశాలల్లో డార్మెటరి తరగతి గదులు, అల్ఫాబెట్లు ప్రకారం నెంబర్లు వేయించడం జరిగిందని, విద్యార్థులు పడుకునే రూములలో నాలుగు బెడ్లకు కలిపి ఒక ఫ్యాన్ తప్పనిసరిగా ఉండే విధంగా డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ఈ నెల 20వ తేదీ నాటిని ఫ్యాన్‌లు, ట్యాబ్లెట్లు అమర్చాలని, అదేవిధంగా టాయిలెట్లు, బాత్రూంలు, మైనార్ రిపేర్లు చేయించి శుభ్రంగా ఉండేలా చూడాలని, విద్యార్థులకు మంచినీరు అందించడానికి బోర్లు గాని, మంచినీటి పంపులు కానీ రిపేర్లు ఉంటే త్వరితగతిన చేయించాలని, పిల్లలు, భోజనాలు చేసిన తరువాత ప్లేట్లు కడుక్కోవడానికి ట్యాంకును ఏర్పాటు చేసి ట్యాంకు చుట్టూ మురికి నీరు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా, నీరు నిల్వ లేకుండా డ్రానేజీలో వెళ్ళే విధంగా ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని ఆదేశించారు. ఈ నెల 18న తప్పనిసరిగా స్పెషల్ ఆఫీసర్‌లందరికి పాఠశాలలో మౌళిక వసతుల కల్పన పనుల కార్యాచరణ పరిశీలించడానికి రివ్యూ తీసుకోవడం జరుగుతుందని, సంబంధిత స్పెషల్ ఆఫీసర్‌లు తప్పనిసరిగా మీ పరిధిలోఇన పాఠశాలల్లో అన్ని పనులు పూర్తయ్యేలా పకడ్భందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ఇంగ్లీష్ భాషను ధారాళంగా మాట్లాడడానికి అలాగే ఇంగ్లీష్‌లో విద్యభోధన బలోపేతం చేయడానికి సంబంధిత సబ్జెక్టు టీచర్లు తెలుగు, హిందీ మినహాయించి మిగతా సబ్జెక్టు టీచర్లకు ఐటీసీ వారి సహకారంతో ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు ఐదు రోజు ప్రత్యేక టెస్టు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అంతకుముందు 20 మంది ఒక టీచర్లకు చొప్పున వేరే కళాశాలలలెక్చరర్‌లతో ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని, తప్పకుండా టీచర్లందరూ ఈ యొక్క శిక్షణను సద్వినియోగం చేసుకుని ఇంగ్లీష్ భాషలో పరిజ్ఞానం పొంది గిరిజన విద్యార్థిని, విద్యార్థులందరికి చక్కటి ఇంగ్లీష్ విద్యాభోధన చేసే విధంగా కృషి చేయాలని ఆనయ అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్, ఎఫ్‌డీసీ అశోక్, ఏసీఎంవో రమణయ్య, డీటీఆర్‌వోఎఫ్‌ఆర్ శ్రీనివాస్, ఏటిడివో నరసింహారావు, ఏపీవో పవర్ మున్నీర్‌పాషా, జేడియం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# దటీజ్ తుమ్మల

**సమస్యల పరిష్కారానికి తక్షణమే చొరవ**

**టీఎస్ఆర్‌టిసి ఎండితో బస్సు సమస్యపై**

**ఫోన్‌లో మాట్లాడిన మంత్రి**

*వాజేడు, మే 07, ప్రభాతవార్త:*


పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా వాజేడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక సమస్యలపై చొరవ చూపారు. మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు రావడంలేదని, ఓ కార్యకర్త సమస్యలు తెలియజేయగా, వెంటనే స్పూందించిన మంత్రి తుమ్మల తెలంగాణ రాష్ట్ర, రోడ్డురవాణాశాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి.ఎస్ సజ్జనార్‌కు ఫోన్ చేసి వాజేడు మండలంలో ఆర్టీసీ బస్సు సమస్యను ఆయన తెలియజేశారు.వెంటనే పరిష్కారానికి చొరవ చూపాలని ఆర్టీసీ ఎండిని కోరారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మంత్రి, తెలంగాణ రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేక పోయినా రైతులకు రైతు బరోసా కింద రూ. 7 వేల కోట్లు ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నామని, గత పాలకులు ఖజానాను ఖాళీ చేసినా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని వాజేడు మండలం అంటే తనకు ప్రత్యేక అభిమానమని, మండల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని అన్నారు. మిర్చి రైతు సమస్యలపై మాట్లాడుతూ స్పైసీ బోర్డు వారితో మాట్లాడి ఇక్కడి మర్చి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని, మండలానికి కావాల్సి న అభివృద్ధి పనులు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే, అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, రాష్ట్ర నాయకులు కత్తి వెంకట స్వామి, నల్లపు దుర్గా ప్రసాద్, బుడగం శ్రీనివాస్, తోటకూర రవి శంకర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతిరేల రవి కుమార్, వాజేడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లె డెనార్జన్, వెంకటాపురం మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, కాకర్లపూడి విక్రాంత్, జెడ్పిటీసీలు పాయం రమణ, ఇర్ప శాంత, పిఎసిఎస్ చైర్మన్‌లు ఎగ్గడి అంజయ్య, చిడెం మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సం

**-రోడ్డుపై విరిగిపడ్డ చెట్లు**


**-దెబ్బతిన్న మిర్చి రాసులు...నేలకొరిగిన వరి**

*మహాముత్తారం, మే 7, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలో మంగళవారం గాలి రాళ్ల వానతో కురిసిన వర్షం కు రోడ్డుల పై మండలంలో విరిగిపడ్డ చెట్లతో వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. ఆరపోసిన మిర్చి దెబ్బతింది. వరి పంట నేలమట్టమైంది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు తడిసి ముద్దాయినాయి. మామిడి పండ్లు రాలాయి. ఇండ్ల పై ఉన్న రేకులు గాలికి ఎగిరిపోయాయి. దింతో మండల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఉన్నత అధికారులు సర్వే నిర్వహించి నష్ట పరిహారం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రమాదవశాత్తు నిప్పంటుకొని శ్రీగంధం తోట దగ్ధం



*రేగొండ, మే 7, ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు నిప్పు పట్టుకొని శ్రీగంధం తోట దగ్దమైన సంఘటన మండలంలోని మడతపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. బాధిత రైతు, గ్రామస్తుల కథనం మేరకు వివిరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కందకట్ల బిక్షపతి గత రెండు సంవత్సరాల క్రితం తనకున్న ఐదేకరాల వ్యవసాయ భూమిలో శ్రీ గంధం, టేకు, సర్వే మొక్కలను నాటాడు. కాగా పక్క చేను రైతు మిరప కొరకను కాలబెడుతుండగా ప్రమాదవశత్తు మిరుగులు పడి సుమారు నాలుగు ఎకరాలలో శ్రీగంధం, టేకు, సర్వే చెట్లు ధ్వంసమైనట్లు రైతు తెలిపాడు. పరకాల నుండి ఫైర్ ఇంజన్, గ్రామంలో 100 మంది యువకులు వచ్చి మంటలను చల్లార్చారు. తోటలో ప్రత్యేకంగా వేసిన షెడ్డు తో పాటు, డ్రిప్పు పైపులు మొత్తం దగ్దం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశాడు. రెండు సంవత్సరాల నుండి సుమారుగా 40 లక్షల రూపాయలను ఖర్చు చేసినుట్ల రైతు బిక్షపతి తెలిపారు. ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సాయం చేయాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

# మార్క్సిజమే ప్రత్యామ్నాయం

**సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు**



*భూపాలపల్లి, మే07, ప్రభాతవార్త*

ప్రపంచ గతిని మార్చిన సిద్దాంతకర్త కారల్‌మార్క్స్ మానవ మనుగడకు పరిష్కారం అని సీపీఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. పట్టణంలోని శ్రామిక భవనంలో మంగళవారం కారల్‌మార్క్స్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బందు సాయిలు మాట్లాడారు. పెట్టుబడిదారునికి అత్యధిక లాభాలకు కారణమైన శ్రామికులచే ఉత్పత్తి చేయబిన అదనపు విలువను ప్రప్రదమంగా మార్క్స్ పేర్కొన్నాడని, సరుకులు, ఉత్పత్తి, చెలామణి, వినియోగం సందర్భంగా అదనపు విలువ ఎర్పడటం, శ్రమదోపిడిని విశ్లేషించి నిరూపించటం జరిగిందన్నారు. ఈ దోపిడిని రద్దు చేయటం ద్వారానే శ్రామికవర్గం విముక్తి సాధిస్తుందని అన్నారు. కారల్‌మార్క్స్ పుట్టి మే 5కు రెండు దశాబ్ధాలు పూర్తయ్యాయని, ప్రపంచం మీద అత్యధికంగా ప్రభావం చూపిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుదారి రమేష్, కడప శేఖర్, విజయలక్ష్మి, మేకల మహేందర్, కొండపాక రజని, దుర్గం రోజా, వసంత, ఎండి సుభాస్, అబ్బాస్ తదితరులు పాల్గోన్నారు.

# ఇంటర్ విద్యార్థికి సన్మానం

*భూపాలపల్లి, మే07, ప్రభాతవార్త*



ఇంటర్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి గుండేటి విష్ణువర్ధన్‌కు భూపాలపల్లి పట్టణంలోని ఆదర్శ పద్మశాలి పరపతి సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇంటర్‌లో పట్టణంకు చెందిన గుండేటి రమేష్ కుమారుడు విష్ణువర్ధన్‌కు ఎంపిసి విభాగంలో 922 మార్కులు సాధించగా సంఘం అద్యక్షులు కొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుబాసి రాజయ్య, గౌరవ అద్యక్షులు గోరంటల విక్రంసేన, కోశాధికారి కూచన కిషన్‌ప్రసాద్, కార్యవర్గ సభ్యులు సంఘం రవీందర్, బూర్ల రమేష్ తదితరులు శాలువా కప్పి సన్మానం చేశారు.






# ఆశాలకు చీరల వితరణ



*ఎర్రుపాలెం, మే 7, ప్రభాతవార్త:*

మండలంలోని బనిగండ్లపాడు, ఎర్రుపాలెం గ్రామాలకు చెందిన 48మంది ఆశావర్కర్లకు సుదర్శన్ పౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చీరలను పంపిణీ చేశారు. కరోనా కష్టకాలంలో ఆశాలు విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు, పాస్టర్ బాణాల జగదీష్‌పాల్ పాల్గొన్నారు.

# 200 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



*ఎర్రుపాలెం, మే 7, ప్రభాతవార్త:*

మండలంలోని మీనవోలు, జమలాపురం, ఎర్రుపాలెం గ్రామాలకు చెందిన 200మంది మంగళవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కాంగ్రెస్ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ హయాంలో సామాన్య ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 150రోజుల్లో మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఐదు గ్యారెంటీలను అమలుచేసి సామాన్య ప్రజల ప్రభుత్వంగా నిలబడిందన్నారు. రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాము కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ అంకసాల శ్రీనివాసరావు, నాయకులు శీలం ప్రతాపరెడ్డి, అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, పుచ్చకాయల వీరభద్రం, శీలం శ్రీనివాసరెడ్డి, బండారు నర్సింహారావు, అనుమోలు కృష్ణారావు, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, మొగిలి అప్పారావు, దేవరకొండ రాజీవ్‌గాంధీ, దేవరకొండ శ్రీనివాసరావు, గూడేటి బాబూరావు, శీలం వెంకటరామిరెడ్డి, శ్రీను, యన్నం పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల





కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల సూచించారు. మంగళవారం ములకలపల్లి మండల పరిధిలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్టీ చెక్‌పోస్టును కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాల నిర్దేశిత స్థానంలో లేకపోవడంతో వాటిని సరి చేయించారు. చెక్‌పోస్టు వద్ద ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. సుబ్బన్నపల్లి ఎంపీపీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఎలక్ట్రికల్ పనులు నిర్లక్ష్యంపై ట్రైబల్ వెల్ఫేర్ ఏఈపై అగ్రహాన్ని వ్యక్తం చేశారు. నిబంధనల మేరకు పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. జగన్నాథపురంలోని పోలింగ్ కేంద్రాల్లో నీటి స దు ం పా య ం ం , మరుగుదోడ్ల నిర్వహణ వైఫల్యం పట్ల సంబందిత అధికారులను ప్రశ్నించారు. పనులను పర్యవేక్షించి రెండురోజుల్లోగా పూర్తి చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. పాత గంగారం గ్రామపంచాయతీ వాగ్గోడ్డు గుంపు గొత్తికోయ ఆవాసాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి 22 కుటుంబాల్లోని వందమందికి నీటి సదుపాయం అందుతుందా అని ప్రశ్నించగా సోలార్ పంపు నుంచి నీరు వస్తోందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ వారిని కొరారు. సీతారాంపురంలోని సుబ్బన్నపల్లి ఆవాసంలో ఉపాధి హామి పథకం పనుల్లో భాగంగా నిర్వహిస్తున్న పాతూరు చెరువు పూడికతీత పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనులు చేస్తున్న 150మంది తమకు ఒక్కొక్కరికి రోజుకు రూ.220 వేతనాన్ని అందుతున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా ఉదయం 6 నుంచి 11గంటల వరకు పని కల్పించి రూ.300 వేతనం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. మే13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుహక్కు ఉన్నవారందరూ తప్పనిసరిగా ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, డీపీవో చంద్రమౌళి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేశ్, నళిని, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, ములకలపల్లి ఎంపీడీవో భారతి, స్థానిక అధికారులు, ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గోన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి...

## - రైతులు, విద్యుత్ వినియోగదారులకు అధికారుల సూచనలు
## - నివారణ చర్యలు తప్పక అనుసరించాలి
## - విద్యుత్ సమస్యలపై ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు

లక్ష్మీదేవిపల్లి, మే 7 - ప్రభాతవార్త:

జిల్లాలో ఉన్న రైతులు, విద్యుత్ వినియోగదారులు ప్రస్తుతం జిల్లాలో గాలి దుమారంతో కూడిన అకాల వర్షాలు పడుతున్నందున విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా మరింత జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్‌శాఖాధికారులు సూచనలు చేస్తున్నారు. విద్యుత్ స్తంభాలు పడిపోవడం, ఒరిగిపోవడం, లైన్లు తెగిపడటం జరుగుతుంటాయని, దీనివల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉంది. ఈ విషయంపై కొత్తగూడెం ఎస్ఈ రమేష్ రైతులకు, వినియోగదారులకు పలు సూచనలు చేశారు. తడిసిన వైర్లను, తీగెలను ముట్టుకోకుండా మరింత జాగ్రత్తగా ఉండాలని, ఏమరపాటుతో, తొందరతనం వల్ల తరచూ విద్యుత్ ప్రమాదాలు జరుగుతుంటాయని, వీటి నివారణ కోసం విద్యుత్‌శాఖ సూచనలు, సలహాలు చేస్తోందన్నారు.

- రైతులు, విద్యుత్ వినియోగదారులకు అధికారుల సూచనలు

1. మీ దగ్గరలో కానీ, మీ ఇంట్లో కానీ తడి చేతులతో విద్యుత్ పరికరాలను, తీగెలను ముట్టుకోకండి. ముఖ్యంగా బట్టలు ఆరేసే దండెంలకు విద్యుత్ వైర్లు తాకకుండా చూసుకోండి. విద్యుత్ ప్రవహిస్తున్న వైర్లకు ఎలాంటి అతుకులు లేకుండా చూసుకోండి. ఒక వేళ అలాంటి అతుకుల వైర్లను వెంటనేఅనుభవం ఉన్న ఎలక్ట్రీషియన్‌తో సరిచేయించండి. మార్చుకోండి.

2. ఆరు బయట ఉన్న విద్యుత్ స్తంభాలను తాకకండి.

3. ఇంటి వరండాలో, ఎలక్ట్రికల్ హౌజ్ వైరింగ్‌కు దగ్గరలో జీఐ వైర్లను దండెంగా కట్టి తడి బట్టలను ఆరవేయడం ప్రమాదకరం.



4. రైతులు ట్రాన్స్‌ఫార్మర్లకు దగ్గరికి వెళ్లకండి. మీ స్టార్టర్ డబ్బాలను నీటిలో తగడవకుండా పైకి ఏర్పాటు చేసుకుఓవాలి. స్టార్టర్ డబ్బాలు ఇనుపవి కాకుండా ప్లాస్టిక్ పీవీసీ డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలి.

5. ఓల్టేజీలో హెచ్చు తగ్గులు ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద శబ్దం వస్తున్నా వెంటనే విద్యుత్‌శాఖకు తెలియజేయాలి.

6. వర్షాల వల్ల చెట్లు లేక చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లకు తాకి షాక్ వచ్చే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. వాటిని తాకకుండా విద్యుత్‌శాఖకు సహకరించాలి.

7. వ్యవసాయ ం నిమిత్తం, గృహాలలో అతుకులు లేని నాణ్యమైన సర్వీస్ వైర్లను మాత్రమే ఉపయోగించాలి.

8. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగెలను తాకరాదు. వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి.

9. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్‌కు గురైన వ్యక్తిని రక్షించాలన్న అతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని కర్ర, ప్లాస్టిక్ లాంటి వస్తువులను వాడటం సరైన పరిష్కారం.

10. ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపుసెట్లను వాడుతున్నప్పుడు కరెంట్ మోటార్లను కానీ, పైపులను కానీ, ఫుట్‌వాల్వులను కానీ ఏమరపాటుతో తాకకూడదు. వ్యవసాయ పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయించాలి. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు స్టార్టర్లు, జీఐ పైపులు, ఫుట్ వాల్వ్‌లు తాకడం అత్యంత ప్రమాదకరం.

11. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అనధికారింగా ఫ్యూజులు మార్చడం, రిపేర్లు చేయడం చేత స్విచ్‌లు ఆపరేట్ చేయడం, కాలిన తీగెలను సరిచేయడం ప్రమాదకరం.

12. మోటారు, పంపుసెట్లకు ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే సొంతంగా సరిచేద్దామని ప్రయత్నిస్తే ప్రాణనష్టం, హాని జరగవచ్చు. మోటారు రిపేరు తెలిసిన వారితోనే రిపేర్లు చేయించాలి.

13. వర్షాలు కురుస్తున్నప్పుడు, కురిసినప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాలు, స్టేవైర్లు, సపోర్టు వైరును, తడిసిన విద్యుత్ ఉపకరణాలను తాకరాదు. రైతులు, వినియోగదారులు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగెలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సర్వీస్ వైర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వాటిని తాకకుండా దూరంగా నడవాలి.

- విద్యుత్ సమస్యలపై ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు

ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగినా, కరెంట్ తీగెలు తెగిపడినా, విద్యుత్ ద్వారా జరిగే ప్రమాదాల గురించి, విద్యుత్ సరఫరాలో అంతరాయాల ఏర్పడటం గురించి తగు సూచనల కోసం 24/7 కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఈ రమేష్ తెలిపారు. ఫోన్ నంబర్ 7901628365 నంబర్‌కు కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని, సర్కిల్ ఆఫీస్‌లో ఏర్పాటు చేశారు. విద్యుత్ వినియోగదారులు, రైతు సోదరులు విద్యుత్ సరఫరాలో అంతరాయాల గురించి, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని, విద్యుత్‌శాఖకు సహకరించాలని విజ్ఞపినత చేస్తున్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# అక్రమ వెంచర్లను నిరోధించాలని తహసీల్దార్‌కు వినతి



చుంచుపల్లి, మే 7 - ప్రభాతవార్త:

మండలంలో జరుగుతున్న అక్రమ వెంచర్లను నిరోధించాలని, ఆక్రమ వెంచర్ల యజమానులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని మండలానికి చెందిన బానోత్ హరి తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఇక్కడ గిరిజనులు మాత్రమే భూములు క్రమ విక్రయాలు జరిపేందుకు చట్ట ప్రకారం అనుమతులు ఉన్నాయని, కానీ కొంతమంది గిరిజనేతరులు గిరిజనుల భూములు దొడ్డిదారిన కొనుగోలు చేసుకొని ఆ భూములను వెంచర్లుగా చేసుకొని క్రమ విక్రయాలు జరుపుతున్నారని, ఈ విషయంపై చర్యలు తీసుకొని బాధ్యులను శిక్షించాలని కోరారు. తాజాగా కొందరు వ్యక్తులు మండలంలోని కిన్నెరస్టీల్ ప్రాంతంలో కొన్ని ఎకరాల భూములను అక్రమ వెంచర్లు వేస్తూ క్రయ విక్రయాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారని, రెవెన్యూ అధికారులు దృష్టిసారించాలని కోరారు.

# మారుమూల ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు: ఎస్ఈ

లక్ష్మీదేవిపల్లి, మే 7 - ప్రభాతవార్త:



జిల్లాలో ఏప్రిల్, మే నెలల్లో కురిసిన వర్షాలకు, ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫ్మార్లు నేలకొరిగాయని, యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు తీసుకుంటూ విద్యుత్ సరఫరాలో జిల్లాలో పట్టణ, గ్రామీణ మారుమూల ప్రాంతాలకు విద్యుత్‌ను పునరుద్ధరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కొత్తగూడెం ఎస్ఈ రమేష్ తెలిపారు. జిల్లా విద్యుత్‌శాఖకు భారీ నష్టం వాటిల్లిందని, దాదాపు 470 స్తంభాలు, 50 విద్యుత్ నియంత్రికలు నేలకొరియగాని అన్నారు. సిబ్బంది విధుల్లో నిమగ్నమై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. విద్యుత్ సమస్యలపై కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, 7901628365 నంబర్‌కు సంప్రదించి తెలియజేయాలని చెప్పారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి సెక్షన్ల పరంగా మెన్, మెటీరియల్‌తో కాంట్రాక్టు ఏజెన్సీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వినియోగదారులకు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు నిరంతరం పాటుపడుతున్నామన్నారు.

## ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఆన్‌డ్యూటీగా పరిగణించి ప్లేడే అలవెన్సులు మంజూరు చేయాలి

కొత్తగూడెం, మే 7 - ప్రభాతవార్త:



ఎన్నికల విధి నిర్వహణకు వెళ్లిన సింగరేణి ఉద్యోగులకు ఆన్‌డ్యూటీగా పరిగణించి ప్లేడే అలవెన్సులు మంజూరు చేయాలని ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ నెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే సింగరేణి ఉద్యోగులకు ఓడీ అలవెన్సులు ఇవ్వాలన్నారు. గత ఏడాది నవంబర్ 30న జరిగిన తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీ ఎన్నికల్లో సాధారణ రోజున అనుసరించే విధానం పరిగణించి ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులక పే షీట్ అధికారులు 8021 కోడ్‌ను పోస్టు చేయాలని యాజమాన్యం ఆదేశించిందని, ఇది ఉద్యోగుల సెలవుదినం వేతనంతో సమానంగా ఉంటుందని, ఇంకా రెండు రోజుల మస్టర్‌లు సంవత్సర మస్టర్లలో జోడించబడలేదని, దీనివల్ల ఉద్యోగులు సంవత్సర హాజర్లలో వేతనం వచ్చే జీతం లీవులు నష్టపోవడం జరిగిందని అన్నారు. ఇది ఎన్నికల వంటి ముఖ్యమైన అసైన్‌మెంట్‌లో ఉద్యోగులకు నష్టం. అలాగే ఎస్‌అండ్‌పీసీ సెక్యూరిటీ సిబ్బందిని ఐదు రోజుల పాటు ఎన్నికల విధుల్లో నియమించారని, ఎస్‌అండ్‌పీసీ సెక్యూరిటీ సిబ్బందిని ఐదు రోజుల పాటు విధుల్లో నియమించారని, ఈ విషయంలో కూడా అదే విధానాన్ని అనుసరించారని, ఇప్పటికైనా ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి టీఏ, డీఏ కూడా అందజేయాలని కోరారు.

## యువ ఓటర్లకు అవగాహన సదస్సు



పాల్వంచ, మే 7 - ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలో పాల్వంచలో ఎన్ఎస్‌యూఐ యువజన కాంగ్రెస్ సంయుక్త సమావేశం మాజీ ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ముక్తేవి గిరీష్ అధ్యక్షతన నిర్వహించారు. 700 మంది యువ కొత్త ఓటర్లు పాల్గొన్నారు. వారికి ఓటుహక్కు ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఎన్నికలు మతతత్వ పార్టీకి, సెక్యులర్ పార్టీకి జరుగుతున్న సందర్భంలో ప్రతీ ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో మనకు మేలు వారిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేబీ శౌరి, ఎడవల్లి కృష్ణ, నూకల రంగారావు, రాజశేఖర్, అజ్మీరా సురేష్ నాయక్, అల్లాడి నరసింహారావు, ఎడారి ప్రదీప్‌కుమార్, ఆబిద్, బట్టు, మురళీ, కట్ట సమ్మయ్య, బుడుగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి సారూ...



పాల్వంచ టౌన్, మే 7 - ప్రభాతవార్త:

మేమంతా పాల్వంచ పట్టణంలోని తెలంగాణనగర్‌లో నివాసం ఉంటున్నామని, నిరుపేద కుటుంబానికి చెందిన వారమని, 2011 నుంచి పాల్వంచ వికలాంగుల కాలనీని ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 817/1 సర్వే నంబర్ ఉన్న భూమిలో జీవిస్తున్నామని న్యాయం చేయాలని కోరుతున్నారు. 80 గజాల స్థలం ఆపుకొని ఆ స్థలంలో ఇళ్లు కట్టుకొని జీవిస్తున్నామని, ప్రభుత్వ భూమిలో ఇళ్లు కట్టుకున్నందుకు మాపై పాల్వంచ రెవెన్యూ సిబ్బంది 30.1.2012న కేసు కూడా పెట్టారని, తర్వాత పాల్వంచ పట్టణానికి చెందిన కాటబోయిన ప్రభాకర్ అనే వ్యక్తి మేం ఉంటున్న స్థలం తమదేనని అంటూ ఇక్కడే నివాసం ఉంటున్న మా అందరిపై జిల్లా కోర్టులో కేసు కూడా పెట్టాడని అన్నారు. అయితే ఇది ఫారెస్టు భూమి అని 20 ఏళ్లలో ఎప్పుడూ రాని ఫారెస్టు అధికారులు, సిబ్బంది తమను రోజూ వచ్చి వేధిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలి: డీఎస్పీ




చండ్రుగొండ, మే 7 - ప్రభాతవార్త:

ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో స్వచ్ఛందంగా ఓటు వేయాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. చండ్రుగొండ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో పోలీసులు, సాయుధ బలగాల కవాతు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి ప్రధాన సెంటర్ మీదుగా గ్రామంలోని వీధుల్లో తిరిగి బస్టాండ్ మీదుగా పోలీస్ స్టేషన్‌కు ఈ ఫ్లాగ్‌మార్చ్ చేరుకుంది. అనంతరం ప్రధాన సెంటర్‌లో డీఎస్పీ ఏఆర్ రెహమాన్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రత కల్పించడం జరుగుతుందని, ప్రజలు తమ ఓటుహక్కునుకను వినియోగించుకోవాలన్నారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, చుంచుపల్లి, చండ్రుగొండ, లక్ష్మీదేవిపల్లి, అన్నపురెడ్డిపల్లి ఎస్సైలు మాచినేని రవి, రమణారెడ్డి, ప్రవీణ్, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## అల్లూరిబాటలో నడుద్దాం




చండ్రుగొండ, మే 7 - ప్రభాతవార్త:

స్వాతంత్ర్య సమరంలో బ్రిటీష్ పాలకులను చెమటలు పట్టించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు బాటలో పయనిద్దామని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఎస్‌కే ఉమర్ అన్నారు. అల్లూరి 100 వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. నాడు తెల్లవారితో పోరాటాలు చేస్తే నేడు మన దొరల పాలనపై ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. నేటి యువత మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరికూటి వెంకట్రావ్, పద్దం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శ్రీను పాల్గొన్నారు.

## మండలంలో భారీ వర్షం
## - చల్లబడ్డ వాతావరణం
## - ఉపశమనం పొందిన ప్రజలు



జూలూరుపాడు, మే 7 - ప్రభాతవార్త:

జూలూరుపాడు మండలంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. వేసవికాలం ప్రారంభం నుంచి ఎండలు అధికంగా ఉండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడానదరు. గత పది రోజులుగా ఎండ వేడిమితో పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు ఉక్కపోతకు గురయ్యారు. భానుడి భగభగలతో ఇబ్బందులు పడిన ప్రజలకు మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఉపశమనం పొందారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన



ములకలపల్లి, మే 7 ప్రభాతవార్త :

ములకలపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. తొలుత సీతారాంపురం పంచాయతీ పాతూరు గ్రామశివారు చెరువులో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి అక్కడ కూలీలతో మాట్లాడారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ కూలీలతో మాట్లాడుతూ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి సుబ్బనపల్లి, జగన్నాథపురం గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను సందర్శించి సౌకర్యాలపై ఆరాతీశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాత గంగారం పంచాయతీ వలసగ్రామమైన వాగొడ్డుగుంపును సందర్శించి ఆదివాసీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సమస్యలు తన దృష్టికి రావడంతో వెంటనే వాటిని పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి ఇస్లావత్ సునీల్‌కు సూచించారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా అధికారులు చూడాలని, ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సీపీఐలో చేరికలు



పాల్వంచ అర్బన్, మే 7 - ప్రభాతవార్త:

పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పెయింటింగ్ అసోసియేషన్‌కు చెందిన వర్కర్స్ సీపీఐ పార్టీలో చేరారు. మంగళవారం శేషగిరిభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు కమ్యూనిస్టులతోనే సాధ్యమన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పనిచేస్తున్నారని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో ప్రముఖ పెయింటింగ్ కాంట్రాక్టర్ అయిలూరి గోపాల్ రెడ్డి, సీపీఐ 29వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 29 వార్డు సీపీఐ నాయకులు మంచినీళ్ల విజయ్, గడసాని వినేష్, గుడివాడ రాము, సీపీఐ పట్టణ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో తడిసి ముద్దైన వరి ధాన్యం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మంగళవారం అకాల వర్షం కురిసి వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాలలో మందకొడిగా కాంటాలు పెట్టడంతో ధాన్యం పోసి 20 రోజులు గడుస్తున్న కాంటాలు పెట్టడం లేదని రైతులు ఆపోతున్నారు. వాతావరణ పరిస్థితులు వాతావరణ కేంద్రం 6 నుండి 9 వరకు వర్షాలు ఉన్నాయని తెలిపింది.

# టీడీపీ పొత్తు ఎవరితో...?

**బిజెపి మీటింగ్‌లో తెదేపా జెండా రెపరెపలు..**

**కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆర్ ఆర్ ఆర్ కు మద్దతుపలికిన తెదేపా ఇన్‌చార్జి**

**దమ్మపేట రూరల్ ,మే 7 ప్రభాతవార్త :**
పార్టీ పొత్తులతో సామాన్య ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. ఒక చోట మద్దతు ఉందంటారు. మరొక చోట లేదంటారు. నాయకులలో సరైన అవగాహన లేదా లేక కావాలనే ఓటర్లను అయోమయానికి గురిచేసి గెలిచే అభ్యర్థులను ఇరకాటంలో పడేస్తున్నారా..? అనే దానిపై అటు కార్యకర్తల్లోనూ, ఓటర్లలోనూ తీరని అనుమానాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవల గత వారం రోజుల క్రితం ఆర్ ఆర్ ఆర్ (రామసహాయం రఘురామి రెడ్డి) ప్రచార వాహనానికి టిడిపి జెండా కట్టి ప్రచారం సాగిస్తుంటే, స్థానికంగా ఉన్న కొందరు నాయకులు టిడిపి జెండా తీసివేయాలని , ఎవరని అడిగి కట్టారని ప్రశ్నిస్తూ జెండా తొలగించేంతవరకూ నానా రభస చేశారు. ఆ తర్వాత ప్రచారం ఎక్కడా టిడిపి జెండా కనిపించలేదు.బాగానే ఉంది. కానీ మంగళవారం స్థానిక ఎంఎల్ఏ జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో



గండుగులపల్లిలోని ఆయన నివాసం వద్ద ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సభకు రాష్ట్ర రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఆయన సమక్షంలోనే అశ్వారావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి కట్రం స్వామిదొర మాట్లాడుతూ టిడిపి మద్దతు సంపూర్ణంగా త్రిపుల్ ఆర్ కు ఉంటుందని, ఆయన గెలుపుకోసం అర్నిశలు టిడిపి శ్రేణులు కష్టపడి పనిచేయాలని బహిరంగంగా ప్రకటన చేశారు. అదే సమయంలో స్థానిక దమ్మపేట మండల కేంద్రంలో జరుగుతున్న బిజెపి సమావేశానికి భారీగా తెలుగుదేశం జెండాలతో ఆటోలలో కార్యకర్తలు రావడం, జై తెలుగుదేశం అంటూ నినదిస్తూ సమావేశంలో జెండాలను ఏర్పాటు చేయడం తో కార్యకర్తలలో అనుమానాలు తారాస్థాయిలో మిన్నంటుతున్నాయి. నిన్నటి వరకూ కాంగ్రెస్ తో ఎటువంటి పొత్తులేదన్న టిడిపి నాయకులు పొంగులేటి మీటింగ్‌లో ఉపన్యాసాలు చేసి, గంట కూడా సమయం లేకుండానే మరలా బిజెపి బహిరంగ సమావేశంలో తెదేపా జెండాలు రెపరెపలాడుతుంటే ఏమాత్రం పట్టించుకోలేదే అంటూ స్థానిక కాంగ్రెస్ నాయకులలో అలజడి రేకెత్తిస్తుంది. అంతేగాక ఓటర్లను కూడా అయోమయానికి గురిచేస్తుంది.

**ఆంధ్రాలో బిజెపికి టిడిపి పొత్తు**

ఆంధ్రాలో జరుగుతున్న ఎన్నికలలో బిజెపితో తేదేపా పొత్తు పెట్టుకున్న సంగతి అందరికీ తెలిసిందే. కానీ తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో ఎక్కడ పొత్తు పెట్టుకున్నారో...? లేక కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నారో...? కార్యకర్తలకు తెలియని పరిస్థితి నెలకొందని కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు ఆలోచనలో పడ్డారు. ఎందుకంటే గత అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి పొత్తు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణంగా ఉంది. అందులో ఎటువంటి అతిశయోక్తి లేదు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలోనే టిడిపి ఎన్నికల పొత్తు ఏమిటనేది స్థానికంగా ఉన్న కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అంతుచిక్కడం లేదు. అందుకు మరికొంచెం ఆర్యం పోసినట్లుగా దమ్మపేటలో మంగళవారం జరిగిన బిజెపి బహిరంగ సమావేశం అనుమానాలకు తెరలేపింది.



## బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ పూర్తి : కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం కలెక్టరేట్, మే7 - ప్రభాతవార్త:**
జిల్లాకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్‌ను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో పాల్వంచ కార్యాలయంలో జిల్లాకు కేటాయించిన 344బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్‌ను పూర్తి చేశామన్నారు. కొత్తగూడెం 32, ఇల్లెందుకు 20 కంట్రోల్ యూనిట్లను కేటాయించామన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్‌సెల్ అధికారి దారా ప్రసాద్, డిప్యూటి తహసీల్దార్ రంగా ప్రసాద్, ఎన్‌పిసి సుశీల్, ఉద్యోగులు నవీన్ పాల్గొన్నారు.

**- కలెక్టర్ ఆకస్మిక సందర్శనః**

పాల్వంచ, ములకలపల్లి మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో కలెక్టర్ ప్రియాంక ఆల ఆకస్మికంగా సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు, తాగునీరు తదితర మౌళిక సదుపాయాలను పరిశీలించారు. పాల్వంచ బస్టాండ్ ఏరియా, మార్కెట్ రోడ్ ఏరియాల్లో పరిశుభ్రత చర్యలు పరిశీలించారు. మురుగు కాల్వల్లో పూడిక తీత, చెత్త సేకరణపై స్థానికుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. మార్కెట్‌రోడ్‌కు ఇరువైపులా ఉన్న మురుగుకాల్వల మూతలను తొలగించి పూడికలు తీయించాలని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, మున్సిపల్ కమిషనర్ స్వామి, పాల్వంచ తహసీల్దార్ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశానంలో అవినీతి "పిశాచాలు"

**నాసిరకం నిర్మాణాలతో కోట్లు స్వాహా ....!**

**కాష్టం మీద బొగ్గుల కోసం కాంట్రాక్టర్లు**

**సత్తుపల్లి, మే 07, ప్రభాతవార్త:**
సామాన్యుడి దగ్గరి నుండి కోటీశ్వరుడి వరకు ఎప్పుడైనా ఆ శ్మశాన వాటిక వద్దకు చేరుకోవాల్సిందే. ఇక్కడ కూడా తోడు వెళ్లిన వారెవరూ కాదు. చివరికి చనిపోయిన వారికి కూడా ఆత్మ శాంతి లేకుండా శ్మశానంలో సైతం అవినీతి పిశాచాలు వెంటాడుతున్నాయి. కాష్టం మీద బొగ్గుల కోసం కాంట్రాక్టర్లు పిశాచాలుగా మారి అవినీతి అక్రమాలకు పాల్పడుతుంటే వైకుంఠదామంలో సైతం ప్రశాంతత కొరవడిందని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. సత్తుపల్లి మున్సిపాలిటీలో హిందువుల శ్మశానవాటికలో దహన సంస్కారాల కోసం వచ్చే సమయంలో రోడ్లు, త్రాగునీరు, మహిళలకు, పురుషులకు వేరు వేరుగా బాత్‌రూమ్‌ల నిర్మాణాలు, విశ్రాంతి గది, పూజ గది తదితర మౌలిక వసతుల కోసం కోట్లాది రూపాయలతో నిర్మాణాలు చేపట్టారు. ఇట్టి పనులన్నీ దీర్ఘకాలికంగా మన్నికగా ఉండాల్సి నవి అనతికాలంలోనే పనుల్లో నాణ్యతా లోపాల మూలంగా రోడ్లు దెబ్బతినడమే కాకుండా చేసిన పై పనుల్లో నాసిరకం మెటీరియల్‌తో కోట్లాది రూపాయలు కాంట్రాక్టర్లు స్వాహా చేశారని, పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో మరియు పట్టణాల్లో ప్రజల అవసరాల దృష్ట్యా వైకుంఠ దామాల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపడం




జరిగింది. దీనిలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీలో ఊరు చివర ప్రధాన రహదారి పక్కనే ఉన్న వైకుంఠ దామంలో టియుఎఫ్ఐడిసి నిధులు రూ. 2 కోట్ల 20 లక్షలు, మున్సిపాలిటీ నిధులు రూ. 90 లక్షలు మొత్తం రూ. 3 కోట్ల 20 లక్షలతో స్మశానంలో వివిధ పనులకు మంజూరైయ్యాయి. ఈ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలకు తిలోధకాలు ఇచ్చి నాసిరకం మెటీరియల్‌తో నిర్మాణాలు చేపట్టారని, తద్వారా ఈ పనుల్లో డొల్లతనం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని, వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు ఎవరూ పట్టించుకోలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ శ్మశాన వాటికకు ఉండాల్సిన స్థలం కూడా అక్రమణకు గురైందని గతంలో ఆరోపణలు రావడం జరిగింది. ఇదే వైకుంఠ దామంలో చుట్టూ ప్రహరీ గోడ, శివుడి విగ్రహంతో పాటు సీసీ రోడ్లు, బర్నింగ్ ఫ్లాట్‌ఫామ్, ఆడ, మగ బాత్‌రూమ్‌లకు, విశ్రాంతి గది, పూజా గది తదితర వాటితో పాటు మట్టి ఫిల్లింగ్ గ్రావెల్ తదితర పనులకు దాదాపు రూ. 3 కోట్ల 20 లక్షల అంచనా వ్యయంతో కాంట్రాక్టర్ నిర్మాణాలు చేపట్టారు. కోట్లాది రూపాయాల పనులు చేపడుతున్న తీరును దగ్గరుండి పర్యవేక్షించాల్సిన ఇంజనీర్లు అటుగా వెళ్లి పట్టించుకోకపోవడంతో అభివృద్ధి పేరుతో శ్మశాన వాటికలో కూడా కాంట్రాక్టర్ అవినీతి పిశాచిలా నిధులు స్వాహా చేశాడని పట్టణ ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. వైకుంఠ దామంలో కోట్లాది రూపాయలతో జరిగిన, జరుగుతున్న పనులలో నాసిరకం నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని సంబంధిత అధికారులు పరిశీలించి పనులు నాణ్యతగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి డిమాండ్ చేస్తున్నారు.

**ఏఈ వివరణ :**

మున్సిపాలిటీ పరిధిలోని వైకుంఠ దామంలో జరుగుతున్న , జరిగిన వివిధ పనులలో నాసిరకం నిర్మాణాలపై మున్సిపల్ ఏఈ సురేష్‌ను మంగళవారం ప్రభాత వార్త వివరణ కోరగా, సీసీ రోడ్ల జాయింట్‌లు సరిగ్గా వేయలేదని, అవి పగుళ్లు కాదని కొట్టి పరేశారు. పనుల్లో నాణ్యత తీరుపై ఇంకా వారికి బిల్లులు రావాల్సి ఉందని, పనులు పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు.

## అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**- పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం చెక్‌పోస్టుల వద్దనముమ్మరంగా తనిఖీలు**

**కొత్తగూడెం క్రైం, మే 7 - ప్రభాతవార్త:**
రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం అం తర్రాష్ట్ర, అంతర జిల్లా చెక్‌పోస్టులను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తనిఖీలు చేశారు.



అక్రమంగా నగదు , మద్యం, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రత ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 13 అంతర్‌రాష్ట్ర సరిహదునద చెక్ పోస్టులను, నాలుగు అంతర్‌జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ చెక్‌పోస్టుల ద్వారా, జిల్లా పోలీసులు చేపట్టిన వివిధ తనిఖీల్లో జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.1,19,50,531ల నగదును, రూ.16,37,324 విలువ గల 2502 లీటర్ల మద్యాన్ని, రూ.2,06,85,300 విలువ గల 928 కేజీల గంజాయిని, రూ.11,22,000 విలువ చేసే బంగారం, వెండి వస్తువులను సావధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి మొతనతం రూ.3,53,95,155 స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. పెనగడప, దమ్మపేట మండలంలోని మందలపల్లి, అల్లిపల్లి, అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టులను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం అశ్వారావుపేట, ఇల్లెందు అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్ వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, అశ్వారావుపేట సీఐ జితేందర్‌రెడ్డి, ఎస్సైలు శ్రీనివాస్, శివరామకృష్ణ, దమ్మపేట ఎస్సై సాయికిషోర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

**నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**

**అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**



**ఖమ్మం, మే 7, ప్రభాతవార్త:**
జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో త్రాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా, అధికారులు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బుధవారం సాయంత్రంలోగా ఖమ్మం నగర పాలక సంస్థకు నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరాలో నాణ్యత విషయమై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుండి సురక్షిత త్రాగునీరు సరఫరా చేస్తున్నప్పటికి ఎక్కడైనా లీకేజీలు ఉంటే నీరు కలుషితమవుతుందని ఇందుకై జాగ్రత్తలు తీసుకోవాలని లీకేజిలను వెంటనే నియంత్రించాలన్నారు. త్రాగునీటి వనరులు లేని ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. కొత్త కాలనీలకు లైన్లు వేసి కనెక్షన్లు ఇచ్చి నీటి సరఫరాకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. బోర్లు ఎండిపోయిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. త్రాగునీటి సమస్యలకు వెంటనే స్పందించాలని అధికారులు సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివకుమార్, జెడ్పిసిఇవో వినోద్, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

## నకిలీ పిస్టల్‌తో బెదిరించి కటకటాలపాలు

**నేర ప్రవృత్తులకు అలవాటుపడి బెదిరింపులు**

**నిందుతుల నుండి నగదు, బొమ్మ పిస్తోల్ స్వాధీనం**

**విచారణ అనంతరం ఆరెస్టు రిమాండ్**

**క్రైం ఖమ్మం, మే 7, ప్రభాతవార్త:**
సులువుగా డబ్బు సంపాదించాలని ఆశతో నేర ప్రవృత్తికి అలవాటుపడి కొంత కాలంగా దందాలు, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడుతూ చివరకు నకిలీ పిస్టల్‌తో బెదిరించి దంపతులు కటకటాలుపాలైన సంఘటన ఇది ఖానాపురంహావేలి పోలీస్‌స్టేషన్ సిఐ బాను ప్రకాష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని కవిరాజ్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఓ వ్యాపారిని ఈ నెల 1వ తేదిన మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించారు. తాము నక్సలేట్లమని తక్షణమే లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో చంపుతామని బెదిరించి నకిలీ పిస్టోలు చూపి గత్యంతరం లేని పరిస్థితుల్లో రూ.5000వేలు తీసుకొని పరారయ్యారు.బాధితులు ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు నగర ఏసిపి ఎస్వీరమణమూర్తి పర్యవేక్షణలో శ్రీశ్రీ సర్కిల్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.అనుమానస్పదంగా కనిపించిన ఇరువురిని అదుపులోకి తీసుకొని విచారించగా వారిలో భార్యభర్తలే నకిలి పిస్తోల్‌తో బెదిరించినట్లు వెల్లడైంది. పోలీస్ విచారణలో కొణిజర్ల మండలం పల్లిపాడుగ్రామానికి చెందిన రాయల వెంకటేశ్వర్లు (45) అతని భార్య రాయల శ్రీలత (36) ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించారు. ఇటీవల కూడా నగరంలో ఓ వ్యాపారాన్ని బెదిరించినట్లు నిందుతుడు పోలీస్ విచారణలో అంగికరించారని పేర్కొన్నారు. ఈ మేరకు స్టేషన్‌లో ఫిర్యాదులు సేకరించిన పోలీసులు క్రైంనెంబర్ 252/2024,యు/ఎస్ 386 ఐపిసి సెక్షన్ కేసు నమోదు చేశారు. ఈ మేరకు నిందితుల నుండి రూ.3వేల నగదు, బొమ్మ పిస్తోల్ స్వాదీనం చేసుకున్నారు.గతంలో సైతం 12 కేసుల్లో నిందుతులుగా ఉన్నట్లు గుర్తించారు. దంపతులను ఆరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ ప్రకాష్ తెలిపారు.

## మూడేండ్లు నిండిన మేయర్ పదవి

**కార్పొరేషన్, మే 7, ప్రభాతవార్త:**



ఖమ్మం నగర ప్రథమ పౌరురాలు (మేయర్) పునుకొల్లు నీరజ పదవి బాధ్యతలు స్వీకరించి మంగళవారానికి మూడేండ్లు నిండాయి. నగరంలో 26వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికైన ఆమెను అప్పట్లో మున్సిపల్ మేయర్‌గా ఎన్నుకున్నారు. ఈ పదవికాలం మూడేండ్లు పూర్తయిన సందర్భంగా మాట్లాడుతూ నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.మిగిలిన పదవి కాలంలో కూడా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు త్వరలోనే పూర్తి చేసి కృషి చేస్తానన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం

**కార్పొరేషన్, మే 7, ప్రభాతవార్త:**



బోనకల్లు మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన మాడుగుల తేజశ్రీ పదవ తరగతి పరీక్షల్లో 10జిపిఏ సాధించింది. విద్యార్థిని ఉన్నత చదువుల నిమిత్తం ఉమ్మడి ఖమ్మం జిల్లా వైన్స్ షాప్స్ ఆసోసియేషన్ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.కాగా విద్యార్థిని తేజశ్రీ తండ్రి మాడుగుల బిక్షం చిరు ఉద్యోగంతో కూతుర్ని కష్టపడే చదివించినందుకు పలువురు అభినందించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన క్యాంప్ ఆఫీసులో తేజశ్రీని మంగళవారం సన్మానించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ కూడా సన్మానించి అభినందించారు.

## గంగోలు చెరువును ప్రక్షాళన చేయాలి

**-చెరువులో నీళ్ళు కలుషితం అవుతున్నాయి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల ప్రదాన కార్యాలయ సమీపంలో ఉన్న గంగోలు చెరువును అధికారులు ప్రక్షాళన చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాద్యక్షుడు సోయం కామరాజు ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం దుమ్ముగూడెం ఎంపీడీవో కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీవో జీ.ముత్యా లరావుకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. లక్ష్మీనగరం గ్రామం వద్ద ఉన్న కే.రేగుబల్లి 1 ఆశ్రమ పాఠశాలలోని వ్యర్థ పదార్థాలు, డ్రైనేజీ సమీపంలో ఉన్న గంగోలు చెరువులో కలవడంతో చెరువులోని నీరు కలుషితం అవుతున్నాయని, దాని వలన చెరువులోకి వెళ్ళే వారికి చర్మవ్యాధులు ప్రబలుతున్నాయని గిరిజనుల సాంప్రదాయం అయిన చేపల వేటకు వెళ్ళి కొంతమంది అస్వస్థతకు గురవుతున్నారని పశువులు ఆ నీళ్ళు తాగడం వలన అనారోగ్యానికి గురవుతున్నాయని, తక్షణమే చెరువును ప్రక్షాళన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చెరువు అలుగు పెంచడం వలన చెరువు ముందు ఉన్న పొలాలన్ని నీట మునిగి ప్రతి సంవత్సరం పంట నష్టం జరుగుతుందని, తక్షణమే ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువును ప్రక్షాళన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**-లక్ష్మీనగరం నుంచి అచ్యుతాపురం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి**

మండల కేంద్రం నుంచి లక్ష్మీనగరం2 అచ్యుతాపురం ప్రధాన రహదారి మరమ్మత్తులకు గురై శిథిలా వస్థకు చేరుకుందని రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని సత్వరమే రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని ఏవీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా అచ్యుతాపురం గ్రామానికి వెళ్ళే రహదారి శిథిలావస్థకు చేరుకోవడంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, వర్షాలు, వరదల వలన గంగోలుచెరువు పూర్తిగా నిండి రహదారిపైకి చేరి రహదారి మరమ్మత్తులకు గురైందని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారి నిర్మాణానికి తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రహదారి నిర్మాణానికి రూ.2కోట్ల నిదులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెం ఎంపీడీవో కార్యాలయంలో ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో తెల్లం ధర్మయ్య, సరియం కోటేశ్వరరావు, గుడ్ల రాంబాబు, గట్టుపల్లి శ్రీను, గట్టుపల్లి వెంకటేశ్వరరావు, వీరస్వామి, తదతరులు పాల్గొన్నారు.

## చెరువుల్లోని పూడిక మట్టిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



**ఖమ్మం, మే 7, ప్రభాతవార్త:**
చెరువుల్లోని పూడిక మట్టిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పనుల క్రింద చెరువుల్లో పూడికతీత పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని చిన్న,సన్నకారు రైతులు సంబంధిత ఎంపిడివో, అదనపు ప్రోగ్రాం అధికారులను సంప్రదించి ట్రాక్టర్ రవాణా ఖర్చును భరించి ఉచితంగా పూడిక మట్టిని తమ పంట పొలాలకు తీసుకెళ్లవచ్చని ఆయన అన్నారు. ఉపాధి హామీ క్రింద జిల్లాలోని 20 మండలాల్లో 304 చెరువు పూడికతీత పనులు 277 గ్రామ పంచాయితిల్లో జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. చెరువు పూడికతీత ద్వారా వచ్చిన మట్టిని ఇప్పటి వరకు 3820 మంది రైతులు తమ పొలాలకు తరలించుకుంటున్నట్లు ఆయన అన్నారు.పూడిక మట్టితో చాలా లాభాలు ఉన్నట్లు, పూడిక మట్టికి పంటకు జీవమని కలెక్టర్ అన్నారు. చెరువు మట్టిలో ఎన్నో పోషక విలువలుంటాయని, తగినంత పాళ్లలో నత్రజని, పోటాషియం, ఫాస్పరస్, జింక్, బోరాన్, సేంద్రియ కార్బన్ పదార్థాలు మొక్కల ఎదుగుదలకు దోహదం చేసే బ్యాక్టిరియాలు పూడిక మట్టిలో ఉన్నాయని పరిశోధనల్లో తేలిందని ఆయన తెలిపారు. రైతులు పూడిక మట్టి వాడడం వల్ల 50శాతం రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని పంట దిగుబడి పెరుగుతుందని ఆయన అన్నారు. పూడిక మట్టి పంటలకు సేంద్రియ ఎరువుగా పనిచేస్తుందని రైతుల పంట సాగుకు అయ్యే ఖర్చు కూడా తగ్గి భూసారం పెరిగి అధిక దిగుబడులు వస్తాయని, పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఓటరు మార్క్ కాపీ రూపకల్పన జాగ్రత్తగా చేపట్టాలి

**రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**



**ఖమ్మం, మే 7, ప్రభాతవార్త:**
ఓటరు మార్క్ కాఫీ రూపకల్పన జాగ్రత్తగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన జిల్లా కలెక్టరేట్‌లో మార్క్డ్ కాఫీలను రిటర్నింగ్ అధికారి తనిఖీ చేశారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేసిన వారికి సంబంధించి ఓటరు జాబితాలో పిబి మార్కింగ్‌ని రిటర్నింగ్ అధికారి ఈ సందర్భంగా పరిశీలించారు. ఆసెంబ్లీ సెగ్మెంట్‌ల వారిగా ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. రిటర్నింగ్ అధికారి తనిఖీ సందర్భంగా డిఆర్డీఓ సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, అధికారులు తదితరులు ఉన్నారు.




# ఏజెన్సీలో ఎన్నో సేవా కార్యక్రమాలు

**-మణుగూరు లయన్స్ క్లబ్**

**చార్టర్ ప్రసిడెంట్ హరిబాబు**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 7 :*

మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో 29 సంవత్సరాలుగా లయన్స్‌క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మణుగూరు లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు అన్నారు. ఆయన సోమవారం రాత్రి మణుగూరు లయన్స్ క్లబ్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు పక్క ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరుగుతుందని అందులో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను నూతన పీఎస్‌టీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతన ప్రసిడెంట్‌గా ఎన్.సత్యప్రకాష్, సెక్రటరీగా మీరాహుస్సేన్, ట్రెజరర్‌గా ఎం.శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం



జరిగిందని తెలిపారు. 2023-24 సంవత్సరం ప్రసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా విద్య, వైద్యంతోపాటు పేద ప్రజలకు అనేక సేవలు అందజేశారు. జోన్, రీజనల్ లెవల్‌లో మణుగూరును బెస్ట్ క్లబ్‌గా, బెస్ట్ ప్రసిడెంట్‌గా , బెస్ట్ సెకండ్ సెక్రటరీగా అవార్డు అందుకున్నారని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ కూడా మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రటరీ మీరా హుస్సేన్, జెడ్‌సీ కృష్ణమోహన్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, చంద్రమోహన్, పీఆర్‌సీ గాజుల రమేష్‌కుమార్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, అడబాల నాగేశ్వరరావు, కత్తి రాము, ఆదిత్యన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పని వేళలు మార్చాలి

**మణుగూరు ఏరియా పర్సనల్ మేనేజర్‌కు**

**కాంట్రాక్టు కార్మిక జేఏసీ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 7 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఎండలు మండిపోతున్నాయని ఓబీ కంపెనీల్లో పని వేళలు మార్చాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో పర్సనల్ మేనేజర్ సింగు శ్రీనివాసరావుకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, కొడిపెల్లి శ్రీలత, కుమారస్వామి, మంగీలాల్, లాలయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 7 :*



మణుగూరు మండల కేంద్రంలో మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసు, ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ.2.5 లక్షలు పట్టుబడినట్లు మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్ తెలిపారు. ఈ దాడిలో పోలీసు, ఫ్లయింగ్‌స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 7 :*

ఇటీవల పాల్వంచ కేటీపీఎస్ 5, 6 స్టేజస్ ఆధ్వర్యంలో టీఎస్ జెన్కో ప్రాజెక్టు కబడ్డీ, అథ్లెటిక్స్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) క్రీడాకారులు కబడ్డీలో తృతీయ స్థానం, డిస్కస్‌త్రో, 800 మీటర్స్ రన్నింగ్‌లో ద్వితీయ స్థానం, లాంగ్ జంప్, జావలిన్‌త్రో 400 మీటర్స్ రన్నింగ్‌లో తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం క్రీడాకారులను బీటీపీఎస్ సీఈ బి.బిచ్చన్న ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జెన్కో ఎస్ఈ పి.పార్వతి, స్పోర్ట్స్ సెక్రటరీ కల్తి నర్సింహారావు, బి.శేషయ్య, డి.రవి, డి.రమేష్, ఎస్.వెంకటేశ్వర్లు, డి.వెంకటేశ్వర్లు, సీహెచ్ ప్రశాంత్, జి.సతీష్, వి.వేణు, కే.మధు, ఎన్.సురేష్, కె.రాము, ఎస్కే మోయినుద్దీన్, అమీర్‌ఖాన్, మురళీ, జెజీ నాయన తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 8న వాహనాల వేలంపాట

**- మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 7 :*

ఈ నెల 8న మణుగూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో వాహనాల వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ వేలంపాటలో పాల్గొనేవారు ఈ నెల 8న ఉదయం 10:30గంటలకు స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఉదయం 11గంటలకు వాహనాల వేలంపాట నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఓటర్ స్పెషాలిటీ సెంటర్‌లో

**-ఓటు హక్కును వినియోగించుకున్న 217 మంది**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 7 :*




మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఐకేపీ భవన్ నందు ఏర్పాటు చేసిన ఓటర్ స్పెషాలిటీ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్‌ను ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది 217 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి తెలిపారు. ఈ నెల 8 తేదీ వరకు ఓటర్ స్పెషాలిటీ సెంటర్‌లో ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిఎస్పి రవిందర్ రెడ్డి

*కరకగూడెం,ప్రభాతవార్త:*

కరకగూడెం మండల పరిధిలోని కొత్తగూడెం, గొల్లగూడెం, చొప్పాల, అనంతారం,పద్మాపురం చిరుమళ్ల తధితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను స్థానిక పోలీసులతో కలిసి మంగళవారం మణుగూరు డిఎస్పి రవిందర్ రెడ్డి పరిశీలించారు.మే 13న జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని కరకగూడెం ఎస్ఐ ఎ రాజేందర్‌కు సూచించారు.అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడారు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించునేందుకు కృషిచేయాలన్నారు. ఆయన వెంట ఏడూళ్ల బయ్యారం సీఐ కర్ణాకర్ కరకగూడం ఎస్ఐ ఎ రాజేందర్,స్థానిక పోలీసు సిబ్బంది ఉన్నారు.



## వాతావరణం మార్పులతో అన్నదాతల అవస్థలు

*అశ్వాపురం,మే07,ప్రభాతవార్త.*



ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి అనుకూలించకపోవడంతో అన్నదాతలు నానా తంటాలు పడుతున్నారు. మండలపరిధిలోని అతిపెద్ద సాగు నీటివనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు ఆయకట్టు ఊరవాయకాలువ కింద మొండికుంట మల్లెలమడుగు రామచంద్రాపురం నెల్లిపాకబంజర రైతులు రెండు వేల ఎకరాలలో యాసంగి వరిసాగు చేశారు.ప్రస్తుతం వరికోతలు ముమ్మరంగా కొనసాగుతుండటంతో కొనుగోలు కేంద్రాలలో ఆరబోసుకు నేందుకు ఖాళీ లేకుండా ధాన్యపు రాశులున్నాయి.సోమవారం సాయంత్రం మంగళవారం మధ్యాహ్నం వాతావరణంలో మార్పులు చోటుచేసుకొని గాలిదుమ్ములు వీచడంతో రైతులు ధాన్యాన్ని తడువకుండా కాపాడుకునేందుకు ఉరుకులు పరుగులు పెట్టారు.ఉరుములు మెరుపులతో హడావిడి చేసినప్పటికి వర్షం పడకపోవడంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు.పదిహేను రోజులపాటు వాతావరణం అనుకూలిస్తే రైతుల కష్టానికి ఫలితం దక్కనుంది.

## శ్రీఆత్మారామచంద్రస్వామి వారి కళ్యాణానికి తరలిరండి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలోని ఎంతో ఘనచరిత్ర కలిగిన శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయంలో ఈ నెల 12వ తేదీన స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి భక్తులు తరలి రావాలని ఆలయ ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు గోర్సా అశోక్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో భక్తులకు విజ్ఞప్తి చేశారు.ప్రతి ఏటా శ్రీరామనవమి అనంతరం 30 రోజుల్లో వచ్చే పునర్వసు నక్షత్రం రోజున శ్రీఆత్మారామచంద్రస్వామి వారి కళ్యాణం దుమ్ముగూడెం దేవాలయంలో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నెల 12వ తేదీ ఆదివారం రోజున ఉదయం 10 గంటల నుంచి 12.30 నిమిషాల వరకు అభిజిత్ లగ్నమందు స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్నామని, స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## రక్తపరీక్ష సేవలను సద్వినియోగం చేసుకోండి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం, దుమ్ముగూడెం, పర్ణశాల పీహెచ్‌సీలలో మే నెలలో టీ -హబ్ ద్వారా నిర్వహించే రక్తపరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి మండల ప్రజలకు మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మూడు పీహెచ్‌సీలలో ఈ నెల 9, 14, 16, 18, 21,23, 25, 28,30 తేదీలలో అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహిస్తున్నట్లు అందుకు మండల ప్రజలు ఈ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని, రక్తపరీక్షలకు వచ్చే వారు తమ ఆధార్‌కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన సూచించారు.

## ప్రజాస్వామ్య సాధనలో పౌరుల ఓటుహక్కే కీలకం

**-జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రజా స్వామ్యంలో ప్రతీఓటు ముఖ్యమే అని జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య సాధనలో భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటుహక్కు ఎంతో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్‌శాతాన్ని పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని తెలిపారు. ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరు బాధ్యతగా తమ ఓటును వేయాలని కోరారు. పోలింగ్ శాతంలో జనగామ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం ఓటుప్రాముఖ్యత, వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం నోడల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో వడగండ్ల వర్ష బీభత్సం

**- ఈదురుగాలు వడగండ్లతో దెబ్బతిన్న మామిడితోటలు**

**- తరిగొప్పుల కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లా వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం ఆకాశం చీకట్లు కమ్ముకుని ఒక్కసారిగా ఈదురుగాలు, ఉరుములు మెరుపులలతో కురిసిన వర్షం బీభత్సం సృష్టించింది. జనగామ జిల్లాకేంద్రంతోపాటు పలు మండలాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులకు మామిడికాయలు నేలరాలాయి. జనగామ పట్టణంలో ఈదురుగాలులు, వడగండ్ల వర్షంతో పలుచోట్ల చెట్లు విరిగి విద్యుత్‌తీగలపై పడడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. అలాగే జనగామ మండలం పెద్దరామన్‌చర్ల గ్రామానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డికి చెందిన 13ఎకరాల మామిడితోట ఈదురుగాలులు వడగండ్ల వర్షంతో కాయలు నేలరాలి నష్టం వాటిల్లింది. అదేవిధంగా తరిగొప్పుల మండలకేంద్రంలోని రైతు తాటి శ్రీనివాస్‌కు చెందిన మామిడి తోటలోని కాయలు పదిరోజుల్లో సంతకు తరలిస్తామనే తరుణంలో ఈదురుగాలులకు నేలరాలి నష్టం వాటిల్లింది. మండలకేంద్రంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయ్యింది. దీంతో రైతులు ఆరుగాలం కష్టించిన ధాన్యం వడగండ్ల వర్షం రూపంలో నష్టం మిగిల్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

## కల్లుగీత కార్మికుడి కుటుంబానికి చేయూత

*రఘునాథపల్లి, మే 7 ప్రభాతవార్త :*

మేము మా గౌడ్ అన్న సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కల్లుగీత కార్మికుడు బూరుగు భిక్షపతి గౌడ్ (60) అనే గీత కార్మికుడు చెట్టుపై నుంచి పడి మృతిచెందిన విషయం తెలిసిందే. మంగళవారం రఘునాథపల్లి మండలం మాదారం గ్రామంలో ఆ కుటుంబ సభ్యులకు మేము మా గౌడ్ అన్న సంక్షేమ సంఘం నుంచి ఆర్థికసాయం అందించారు. త్వరలో మండల వ్యాప్తంగా గీత కార్మికులను ఆదుకునేందుకు మా స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థికసాయం అందిస్తామని రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్రకార్యదర్శి గర్వందుల అశోక్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగు శ్రీనివాస్ గౌడ్, గట్టు మల్లగౌడ్, బాల్నే నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మృతుల కుటుంబాలకు చేయూత


*రఘునాథపల్లి, మే 7 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఇటీవల మరణించిన రఘునాథపల్లి మండలానికి ఫోటోగ్రాఫర్స్ రాసమల్ల యాకస్వామి, ఊడుగుల రవీందర్ కుటుంబాలకు భరోసా కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం మండలకేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఫోటోగ్రాఫర్స్ మండల అధ్యక్షుడు ముప్పిడి సాంబ అధ్యక్షతన వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె లింగమూర్తి, మాజీ ఎంపీపీ ఎర్రోళ్లకుమార్‌గౌడ్, జిల్లా ఫోటోగ్రాఫర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్లాల లింగమూర్తి పాల్గొని జ్యోతిప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా ఫోటోగ్రాఫర్లైన రాసమల్ల యాకస్వామి, ఉడుగుల రవీందర్ చిత్రపటాకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యాకస్వామి కుటుంబానికి రూ.1.75లక్షలు, ఉడుగుల రవీందర్ కుటుంబానికి రూ.1.60లక్షలు చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జనగామ జిల్లా గౌరవ అధ్యక్షుడు కామిని రాము, జిల్లా ఉపాధ్యక్షుడు కొన్నె సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, జిల్లా కోశాధికారి తాండ్ర ప్రవీణ్, ఆర్గనైజర్ రాసమల్ల మల్లేశ్, అసోసియేషన్ మండల ఉపాధ్యక్షులు బిట్ల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి గంద్ర నవీన్, భరోసా కన్వీనర్ కొయ్యడ రాజు, అన్ని మండలాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

## అకాలవర్షంతో అన్నదాత ఆగమాగం

*తరిగొప్పుల, మే 7 ప్రభాతవార్త :*



అకాల వర్షంతో చేతికి వచ్చిన పంటలు తడిసి ముద్ద వ్వడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. సాయంత్రం కురిసిన అకాల వర్షానికి వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయినయంది. ధాన్యం తడవడంతో రైతుల ఇబ్బంది వర్ణనాతీతం. మరోవైపు ఈదురుగాలులతో మామిడి వంటి పంటలు దెబ్బతిన్నాయి. మండలకేంద్రంలోని రైతు తాటి శ్రీనివాస్ మామిడి తోట సరుకు ఇంకో పదిరోజుల్లో సంతకు తరలిస్తామనే తరుణంలో ఈదురుగాలులకు తోట మొత్తం నేలరాలిందని రైతు ఆవేదన వ్యక్తంచేశాడు. తడిసిన ధాన్యాన్ని అంచనావేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పదిలో వందశాతం ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘనసన్మానం

*పాలకుర్తి, మే 7 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వందశాతం ఫలితాలు సాధించిన మండలంలోని ఉత్తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. పాలకుర్తి మండలంలోని ఉన్నత పాఠశాలలు పాలకురినత, బమ్మెర, ముత్తారం, దర్దెపల్లి, మల్లంపల్లి, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల గూడూరు పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించినందుకు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, డీఈవో కె.రాము ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులను ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు పాయం శోభారాణి, ముచింతల రామ్మోహన్‌రావు, కొండ సురేందర్, కుల్లా ప్రవీణ్‌కుమార్, సంధ్యారాణి, మనోహర తదితరులను కలెక్టరన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది నరేష్, తాడూరు రమేష్, దండిగ అరుణ, ఇందిర, కిషన్, విజయేందర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## నారాయణగిరి పల్లె బిఆర్ఎస్ అధ్యక్షుడిగా రాజబాబు



*వెంకటాపూర్, మే 7, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని నారాయణగిరిపల్లె గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. ఈ ఎన్నిక కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్డీ. అల్లిమియా, ఆశాడపు దేవెందర్ ప్రజాపతి, నరిగె రాజ్ కుమార్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా కోరె రాజబాబు, ఉపాధ్యక్షుడిగా ముప్పిడోజు బ్రహ్మచారి, గౌరవ అధ్యక్షుడు రౌతు విజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎమ్డీ. నసీరుల్ల, కార్యదర్శి చింతం సాంబయ్య, కోశాధికారి అచ్చునూరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ముప్పిడోజు దేవెందర్, పెంతల రాజు, పెగ్గాపురం రఘుపతి, అన్నారం సాంబయ్య, కొయ్యల తిరుపతి, బుడిగొండ రాజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నామినేషన్‌కు

**తరలిన ములుగు బిఆర్ఎస్ నాయకులు**



*ములుగు, మే 7, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డి నల్గొండలో మంగళవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఏనుగు రాకేష్ రెడ్డి గతంలో ఇంజనీరింగ్ చదివి బిట్స్ ఫిలానీ కాలేజీలో గోల్డ్ మెడల్ సాధించాడాని తెలిపారు. అదే విధంగా ఎంతో మంది నిరుపేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సహాయం అందించి వారి అభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తి రాకేష్ రెడ్డి అని ఆయన అన్నారు. ఉన్నత చదువులు పూర్తి చేసుకొని దేశ విదేశాల్లో ఉద్యోగాలను చేసి వాటిని వదిలేసి ప్రజా సేవ కోసం 2013 లో రాజకీయ రంగ ప్రవేశం చేశాడని పేర్కొన్నారు. గతంలో ఎన్నో పోరాటాలు చేసిన రాకేశ్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ తరపున కేసిఆర్ పట్టభద్రులుగా ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ స్థానంకు టికెట్ ఇచ్చి బరిలో నిలిపాడని ఆయన తెలిపారు. పట్టభద్రులు విధిగా రాకేష్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జంపన్న నాయక్ పిలుపునిచ్చారు.

## బీజేపి పార్టీ ప్రచారం రథం ఫ్లెక్సీ చింపిన వ్యక్తిపై కేసు నమోదు

*నడికూడ,ప్రభాతవార్త:*

లోక్‌సభ ఎన్నికల నేపద్యంలో బీజేపి పార్టీకి చెందిన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ ప్రచార రథం నడికూడ మండల వరికోల్ గ్రామంలో ప్రచారం చేస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీకి చెందిన కణాల మదుకర్ బీజేపి పార్టీ ప్రచార రథానికున్న ఫెక్సీలను చింపగా,బీజేపి పార్టీ నడికూడ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి పరకాల పోలీస్టేషన్‌లో పిర్యాదు చేయగా ఎన్నికల కోడ్ ఉల్లంఘుంచి ప్రచార రథం యొక్క ఫ్లెక్సీలను చింపిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వేసవిలో పామాయిల్ తోటలపై ప్రత్యేక దృష్టి తీసుకోవాలి



*దమ్మపేట, మే 7 ప్రభాతవార్త:* దమ్మపేట మండలంలో రైతులు అధిక మొత్తంలో పామాయిల్ పంటలు సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వేసవి కాలంలో పామాయిల్ తోటల సాగు విషయంలో ప్రత్యేక దృష్టి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధికారులు సూచిస్తున్నారు. మూడేళ్ళ లోపు వయసు గల పామాయల్ తోటల్లో మొక్కకు 3 అడుగుల దూరంలో జనుమును, పచ్చిరొట్ట ఎరువు పంటగా నాటు కోవాలని, జనుము పూతకు వచ్చిన వెంటనే చిన్న చిన్న ముక్కలుగా కోసి పాదుల చుట్టూ వేయాలి. ప్రతీ మొక్కకు ఇరువైపులా మైక్రోజెట్ అమర్చుకోవాలి. వేసవిలో చిన్న మొక్కలకు రోజుకు 150 నుండి 160 లీటర్ల నీటిని అందించాలి. చెట్టుకు ఇరువక్కల ఒక్కో జెట్‌కు గంటకు 40 లీటర్ల నీటిని సరఫరా సామర్థ్యం ఉన్నట్లయితే రోజుకు 2గంటల నీరు అందించాలన్నారు. ఎదిగిన తోటల్లో వేసవికాలంలో ప్రతీ చెట్టుకు రోజుకు 250 నుండి 330 లీటర్ల నీటిని అందించాలి. మూడేళ్ల లోపు వయసు ఉన్న మొక్కల్లో పూగుత్తులను ప్రతీనెల రెండుసార్లు తొలగించాలి. అవసరం మేరకు మాత్రమే ఎండిన విరిగిన లేదా చీడపీడల ఆకులను తొలగించాలి. పచ్చి ఆకులను నరికి వేయవద్దు.

**అంతర్‌పంటల్లో జాగ్రత్తలు:**

పామాయిల్ తోటల్లో అంతర్ పంటలు వేస్తే సిఫారసు మేరకు నీరు తప్పకుండా అందేలా చూసుకోవాలి. పోషకాలను తప్పనిసరిగా అందించాలి. ఎలాంటి పోషకాలను అందిస్తున్నారో అవగాహన అవసరం. ఎదిగిన తోటల్లో గెలలు కోసిన తరువాత నరికి ముక్కలు చేసి పామాయిల్ ఆకులను, మగ పూత గుత్తులను, మొక్కజొన్న చొప్పను, ఖాళీ పామాయిల్ గెలలను పాదుల్లో మల్చింగ్‌గా పరచాలి. తోటల్లో పక్వానికి వచ్చిన ప్రతీ గెలను అల్యూమినియం కడ్డీని లేద కత్తిని ఉపయోగించి కోయాలి.

**పోషకాలపై జాగ్రత్తలు అవసరం:**

ఎదిగిన పామాయిల్ తోటలకు నెలకు ఎకరాకు 5కిలోల యూరియా, 3కిలోల డిఎపి, 5 కిలోల మ్యూరెట్ ఆఫ్ పోటాష్, 2.5 కిలోల మెగ్నీషియం, సల్ఫేట్‌ను, ఒక కిలో, బోరాక్స్‌ను విడివిడిగా నీటిలో కరిగించి ఫెర్టిగేషన్ ద్వారా మొక్కలకు అందించాలి. ఇలా చేయడం వల్ల సమయం, ఎరువుల ఖర్చు కూడా తగ్గుతుంది. తోటల్లో ఎక్కువగా పోషక లోపాలు కనిపించినట్లయితే మట్టి మరియు పత్ర విశ్లేషణ కొరకు నమూనాలను సిఫారసు చేసిన విధంగా సేకరించి పంపించాలి. ఇలా చేయడం వలన వేసవిలో తోటలను కాపాడుకొని మంచి దిగుబడులు పొందవచ్చునని నిపుణులు సూచిస్తున్నారు.

# చెక్‌పోస్టు తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





*అశ్వారావుపేట రూరల్, మే 7 ప్రభాతవార్త:* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మంగళవారం స్థానిక ఆంధ్రా, తెలంగాణ సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి ప్రకారం అంతరాష్ట్ర, అంతర్ జిల్లా చెక్‌పోస్టులను ఎస్పీ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ క్రమంలో ఎస్పీ మాట్లాడుతూ అక్రమంగా నగదు, మద్యం, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 12 అంతరాష్ట్ర సరిహద్దుచెక్‌పోస్టులను, 4 అంతర్ జల్లా సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చెక్ పోస్టుల ద్వారా ఇప్పటి వరకూ రూ.3,53,95,155ల విలువ చేసే మద్యం, నగదు, గంజాయి పట్టుకోవడం జరిగిందన్నారు. అనంతరం స్థానిక వ్యవసాయ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సిఐ జితేందర్‌రెడ్డి, ఎస్ఐలు శ్రీనవాస్, శివరామకృష్ణ, దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



*చెన్నారావుపేట, మే 7, ప్రభాతవార్త* ప్రతి ఒక్క ఓటరు ప్రజాస్వామ్యం మనకు అందించిన ఓటు హక్కును స్వేచ్చాయుతంగా వినియోగించుకోవాలని ఆశాజ్యోతి మండల సమైక్య అధ్యక్షురాలు కద్దూరి హైమ, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్‌లు అన్నారు. మంగళవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో గ్రామ సంఘ అధ్యక్షులకు క్షేత్రస్థాయి సిబ్బందికి వారు ఓటు హక్కుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వికలాంగ, వయోవృద్దుల మండల సూపర్వైజర్‌గా విధులు నిర్వహిసునతన్నామని, ఇందులో భాగంగా గతంలో మాదిరిగా క్షేత్రస్థాయి సిబ్బందిగా వీవోఏలు నిబద్ధతతో పూర్తిస్థాయిలో పనిచేసి 100 శాతం వయోవృద్దుల వికలాంగుల ఓటింగ్ సరళిని పెంచే విధంగా కృషి చేయాలన్నారు. వయోవృద్దులు, వికలాంగులు ఎవరిపై ఆధారపడకుండా ఓటు వేసే విధంగా ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఏర్పాటు చేస్తున్న రవాణా సౌకర్యము, వీల్ చైర్ సౌకర్యాన్ని అందిస్తూ, వీవోఏలు విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, సుజాత, స్వరూప, వివిధ గ్రామాల ప్రతినిధులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, మంజుల, శ్రీలత, క్షేత్ర స్థాయిసిబ్బంది అస్మా, సుధా, మంజుల, ఐలయ్య, శ్యామ్, కుమారస్వామి, సమైఖ్య సిబ్బంది రజిత ఉమా తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## పేటలో భారీ వర్షం
## గాలిదుమారంతో నేలవాలిన పంటలు
## చల్లబడిన వాతావరణం



*అశ్వారావుపేట రూరల్, మే 7 ప్రభాతవార్త:* అశ్వారావుపేటలో ఒక్కసారిగా మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం పడింది. ఒక్కసారిగా వాతావరణంలో నెలకొన్న మార్పులతో గాలిదుమారంతో కూడిన వర్షం పడింది. దీంతో ఒకపక్క వాతావరణం చల్లబడగా గాలిబీభత్సానికి అరటి, మామిడి పంటలు నేలవాలాయి. మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని గుర్రాలచెరువు,



నారంవారిగూడెం, ఊట్లపల్లి, వినాయకపురం తదితర గ్రామాల్లో వర్షంతో పాటు గాలివాన బీభత్సవ సృష్టించింది. దీంతో గుర్రాలచెరువు ప్రాంతంలో అరటి తోటలు నేలవాలాయి. మరికొద్ది రోజుల్లో చేతికి అందే పంట వర్షం కారణంగా పాడవ్వడంతో పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామిడి గాలి ప్రభావంతో రాలిపోయింది. దీంతో రైతులు లబోదిబో మంటున్నారు. ఇదిలా ఉండగా భానుడి భగ భగలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న క్రమంలో వర్షం ప్రభావనికి చల్లబడింది. దీంతో తీవ్ర ఉక్కపోతతో ఉన్న ప్రజానీకానికి కొంత ఉపశమనం కలిగింది.

## చెలికానిని పరామర్శించిన తుమ్మల



*దమ్మపేట, మే 7 ప్రభాతవార్త:* మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామానికి చెందిన చెలికాని రంగారావును తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను తుమ్మల పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కొయ్యల అచ్యుతరావు ఉన్నారు.

# ఆదివాసీ హెల్ప్ లైన్ సహకారంతో బాధితుడికి చేయూత



కారేపల్లి, మే 7,, ప్రభాతవార్త :

వెన్ను ముఖకు తీవ్రమైన గాయం అవడం వలన కాళ్ళు చేతులు నడుము భాగం కదలలేని స్థితిలోకి వెళ్లి చికిత్స పొందుతున్న సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కొర్సా కిరణ్ కు ఆదివాసీ హెల్ప్ లైన్ ఇల్లందు ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు ఆదివాసీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల నుండి విరాళాలు సేకరించి 17,500 రూపాయలు బాధితుడికి ఇచ్చారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పోలంపల్లి గ్రామ నివాసి అయిన కొర్సా కిరణ్ 8 నెలల క్రితం ఎద్దును చేను నుండి తోలుకిని వస్తుండగా ఆ ఎద్దు వెనుక నుండి కొమ్ములతో అనేక పార్లు పొడవడంతో కిరణ్ కు తీవ్రగాయమైంది అప్పటికప్పుడే కాళ్ళు చేతులు, నడుము చచ్చుపడి కదలలేని స్థితిలోకి వెళ్ళినాడు కుటుంబ సభ్యులు వెంటనే ఖమ్మం ఆసుపత్రికి తరలించగా ఆపరేషన్ చేసినారు. ఇప్పటికే పది లక్షల రూపాయలు ఖర్చు అయినప్పటీకీ కాళ్ళు చేతులు నడుం భాగం కదలడం లేదు. ఇతరుల సహాయంతో చక్రాల కుర్చీలో ద్వారా మాత్రమే తిప్పుతున్నారు హాస్పిటల్ కి వెళ్ళినప్పుడల్లా చికిత్సకు, టాబ్లెట్లకు 15,000 రూపియతత ఖర్చు అవుతుందని కిరణ్ అన్నారు. దాతలు స్పందించి కొర్సా కిరణ్ కు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆదివాసీ హెల్ప్ లైన్ ఇల్లందు వ్యవస్థాపకులు కబ్బాకుల రవి, హెల్ప్ లైన్ అధ్యక్షులు కుర్సం అంజయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హెల్ప్ లైన్ వ్యవస్థాపకులు కబ్బాకుల రవి, ఆదివాసీ హెల్ప్ లైన్ అధ్యక్షులు కుర్సం అంజయ్య, కోశాధికారి ఉండం నాగేందర్ రావు, ఉపాధ్యక్షులు చాపల రమేష్ బాబు, సభ్యులు కొర్స రాజేష్, చీమల కృష్ణయ్య, తుడుందెబ్బ నాయకులు పూనెం శివరాం తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు



కారేపలి, మే 7, ప్రభాతవార్త :

తోడిదల గూడెం ఎంపీటీసీ సింగరేణి మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పెదపోయిన ఉమా శంకర్ మంగళవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.. ఇటీవలే టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఉమా శంకర్ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీస్సులతో మంత్రి పొంగులేటి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ తనకు వచ్చిన పదవిని పార్టీ ఉన్నతికే కృషి చేసే ఉమా శంకర్ అనతి కాలంలోనే ప్రజాభిమానం చూరగొన్నారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు స్వల్ప వ్యవధిలోనే సమస్యలను గుర్తించి పరిష్కరించిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు ప్రధానంగా సింగరేణి మండలంలో పలు పంచాయతీలలో రహదారుల ఏర్పాటు తో పాటు ప్రభుత్వం ద్వారా మంజూరైన వివిధ పథకాలకు సంబంధించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించేలా సఫలీకృతుడయ్యాడు ఎంపీటీసీ మాట్లాడుతూ పార్టీ తనకు ఏ బాధ్యత అప్పగించిన సామాన్య కార్యకర్తగా పనిచేస్తానన్నారు పార్టీ ఆదేశాను సారం నడుచుకుంటూ పార్టీఅభ్యర్థి విజయానికే కృషి చేస్తానని తెలిపారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట, మే 7, ప్రభాతవార్త

మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన న్యాయవాది, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోటూరి రవి నాయనమ్మ మోటూరి రామనర్సమ్మ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు. ప్రగాఢ సానుభూతిని తెలిపిన వారిలో మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి పరామర్శ



చెన్నారావుపేట, మే 7, ప్రభాతవార్త

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన గాదగోని సదయ్య ఇటీవల అనారోగ్యయంతో మరణించారు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సదయ్య కుటుంబ సభ్యులు రాజు, చిరంజీవిలను పరామర్శించారు. వీరి వెంట మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, నాయకులు బొంత శ్రీను, మాజీ సర్పంచ్ నర్సయ్య, మాజీ ఎంపిటిసి ఈర్యా, కుండే కుమారస్వామి, జోరు, వీరయ్య, చెవ్వ వెంకన్న, విజయ్, శోభన్‌కుమార్, రమేష్, పాల్గొన్నారు.

# 108 వాహనం ప్రజలకు అందుబాటులో ఉంటుంది



దుగ్గొండి, మే 7, ప్రభాతవార్త

108 వాహనం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తుందని జిల్లా కోఆర్డినేటర్ రాము అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలతో 108 వాహనంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 వాహనం 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి అనునితనయం సేవలందిస్తుందన్నారు. 102 వాహనం చిన్నపిల్లలకు టీకాలు, గర్భిణీ బాలింతలకు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళుతుందన్నారు. గ్రామాల్లో ప్రజలు 108, 102 వాహనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గ, సిహెచ్‌వో సలోమి, హోచ్ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబిత, ఫార్మసిస్టు రమణ, ఏఎన్ఎంలు రోజమ్మ, ఆశాలు సునిత, జయశ్రీ, 108 వాహనం సిబ్బంది రామ్మూర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ ఎమ్మెల్సీ టిక్కెట్‌ను ఇప్పించండి



కాజీపేట, ప్రభాతవార్త

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ టిక్కెట్‌ను తనకు ఇప్పించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులైన ఆర్.కృష్ణయ్యకు బీజేపీ నేత మేకల కేదారి యాదవ్ వినతిపత్రాన్ని సమర్పించారు. హైద్రాబాద్‌లో మంగళవారం కృష్ణయ్యను కలుసుకుని మాట్లాడారు. ఈ మేకకు ఎమ్మెల్సీ టిక్కెట్‌ను బీసీలకు కేటాయించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని కృష్ణయ్య తెలిపారు. రాజ్యాధికారాన్ని సాధించడంలో బీసీలు ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. నాయకులు బుట్టి శ్యాం, పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తీరని నష్టం

ఖానాపురం, మే 7, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో అకాల వర్షం ఈదురు గాలులతో తీరని నష్టం నెలకొంది. చేతికి అందివచ్చిన వరి పంట నేలకూలి రైతన్నకంట కన్నీరు మిగిలింది. బుదరావుపేట గ్రామానికి చెందిన కట్ల సతీష్ ఇంటి రేకులు లేచి పడటంతో వారు నిరాశ్రయులయ్యారు. దీంతో పాటు పలు గ్రామాల్లో నివాసులు దెబ్బతినడంతో పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రభుత్వం స్పందించిన నష్టపోయిన బాధితులకు పరిహారం అందించాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

# విద్యుత్ షాక్‌తో రెండు గేదెల మృతి



కారేపల్లి, మే 7,, ప్రభాతవార్త :

సింగరేణి మండలం బాజు మళ్ళాయి గూడెం గ్రామ సమీపంలో విద్యుత్ శాఖకు గురై రెండు పాడి గేదలు మృతి చెందాయి సోమవారం రాత్రి సమయంలో ఈదురుగాలుల ప్రభావంతో బాజు మల్లయ్య గూడెం పరిధిలో కరెంటు తీగలు తెగి కింద పడడంతో ఇద్దరఉ రైతులు సంబంధించి పాడి గేదెలు చనిపోయాయి ఈ గ్రామానికి చెందిన పుసులూరి రాంబాబు 2 కొంక రాము లకు చెందినవి ఈ ఘటనలో సుమారు లక్ష రూపాయల విలువ చేసే గేదలు మరణించడంతో బాధిత కుటుండాలు ఆందోళన చెందుతున్నాయి విద్యుత్ శాఖ అధికారులు బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని చీమలపాడు మాజీ సర్పంచ్ అజ్మీర కిషోర్ కోరారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు



నెక్కొండ, మే 7, ప్రభాతవార్త

మండలంలోని చెరువుముందరితండా, కున్సోతుతండా, చిన్నకార్పోలు గ్రామాల్లో ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ టాస్క్ ఫోర్సు వరంగల్, నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది కలిసి మంగళవారం జాయింట్ రైడ్స్ నిర్వహించారు. ఈ రైడ్స్‌లో నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి 45 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని 2300 లీటర్ల చెక్కెర పానకాన్ని ద్వంసం చేశారు. ఈ దాడులలో అసిస్టెంట్ కమీషనర్ నాగేంద్రర్‌రావు, ఏఈఎస్ మురళీధర్, శ్రీనివాస్‌రెడ్డి, సిఐలు నరేష్‌రెడినడ, రమేష్, చందర్, నాగేశ్వర్‌రావు, ఎస్ఐలు రాజన్న, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

## -నియోజకవర్గంలో 2 లక్షల 43 వేల 943 మంది ఓటర్లు -294 పోలింగ్ బూత్‌లు, 1540 పోలింగ్ సిబ్బంది - ప్రభాత వార్తతో కల్లూరు ఆర్డీవో రాజేందర్‌గౌడ్






సత్తుపల్లి, మే 07, ప్రభాతవార్త: ఈనెల 13న జరగనున్న ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలకు సత్తుపల్లి నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి అయినట్లు సత్తుపల్లి అసెంబ్లీ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేంద్రగౌడ్ తెలిపారు. మంగళవారం ప్రభాతవార్తతో నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను ఆయన వివరించారు. నియోజకవర్గంలో ఓటర్లు తమ ఓటు హక్కును పూర్తిగా వినియోగించుకునేందుకు గాను 294 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయగా, నియోజకవర్గంలో 2 లక్షల 43 వేల 943 మంది ఓటర్లకు గాను పురుషులు 1 లక్షా 18 వేల 490 మంది, మహిళలు 1 లక్షా 5 వేల 441 మంది ఓటర్లకు గాను ఇతర్లు 12 ఓట్లు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు గాను ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా వివిప్యాడ్‌లు 411, 199 బ్యాలెట్లు, కొత్తగా కంట్రోల్ ప్యాడ్స్ 364 సిద్ధం చేసి ప్రతి పోలింగ్ బూత్‌లో లైవ్ వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఏ విధమైనటువంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీటి సౌకర్యం, విద్యుత్, ఫ్యాన్‌లు, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1540 మంది పీవోలు, ఏపీవోలు మరియు ఇతరులకు పోలింగ్‌పై శిక్షణ పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

హోమ్ ఓటింగ్ 447 :-

సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 85 సంవత్సరాలు దాటినటువంటి వృద్ధులకు మరియు దివ్యాంగులకు ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ విధానాన్ని ఏర్పాటు చేసింది. ఈ విధానం వల్ల స్వయంగా వారి ఇళ్ల వద్దకే ఎన్నికల టీమ్ వెళ్లి ఓటు వేయించే విధంగా ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగింది. వృద్ధులు 220 మంది, వికలాంగులు 227 మంది మొత్తం 447 మంది ఓటర్లకు గాను ఇప్పటి వరకు 404 ఓట్లు వేయించడం జరిగిందని, రేపటితో ఈ ఓటింగ్ వినియోగించునే అవకాశం కమిషన్ కల్పించిందని అన్నారు. ఈ హోమ్ ఓటింగ్ ఈనెల 3 నుండి 8వ తేదీ వరకు ఏర్పాటు చేయగా, ఒక్కొక్క టీమ్‌లో పీవో, ఏపీవో, సెక్టార్ ఆఫీసర్, పీఎల్ఓ తోపాటు 9 మంది ఒక టీమ్‌గా వెళ్లి హోమ్ ఓటింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని,

ఇలాంటివి మండలానికి ఒక టీమ్ చొప్పున ఈ హోమ్ ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయడానికి ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లు 1320 మందికి ఇవ్వడం జరిగిందని, ఇందులో 934 మంది ఇప్పటికే ఓట్లు వేశారని, మిగతా వారు నేటితో గడువు ముగుస్తుందని అన్నారు. అదే విధంగా ఆర్టీసీ డ్రైవర్లు, మెడికల్ సిబ్బంది ఎమర్జెన్సీ ఓటర్ల కింద 155 మందికి గాను 100 మంది ఓటింగ్ పూర్తి చేయడం జరిగిందని ఆర్డీవో రాజేందర్ గౌడ్ చెప్పారు. ఈవిఎంల కమిషనింగ్ పూర్తి చేసి ఎన్నికల సిబ్బందిని కూడా అప్రమత్తం చేసి పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆర్డీవో రాజేందర్‌గౌడ్ చెప్పారు.

# గాలి వాన భీభత్సంతో మామిడి, వరి రైతుల గగ్గోలు





పెనుబల్లి, మే 7, ప్రభాతవార్త: గత రెండు రోజుల క్రితం వచ్చిన గాలి వాన భీభత్సంతో జరిగిన నష్టం నుండి కోలుకోకముందే మరో సారి మంగళవారం సాయంత్రం వచ్చిన గాలి వాన భీభత్సంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. మామిడి రైతులు ఉదయం నుండి కాయలు కోసి తీరా మార్కెట్‌కు తరలించే సమయంలో ఆకస్మాత్తుగా గాలి వాన రావడంతో మామిడి పంట మొత్తం వర్షానికి తడిసి ముద్దయింది. మామిడి కాయలు తడవటంతో మామిడి రైతులు వ్యాపారస్తులు, తీవ్రంగా నష్టపోయామని ఆవేదన చెందుతున్నారు. అలాగే పలు చోట్ల వరి రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కోసి బస్తాలు లేక కొద్ది రోజులు, మిల్లర్ల వలన కొద్ది రోజులు ధాన్యం కాటాలు లేకపోవడంతో ఇటీవల కురిసిన మంగళవారం కురిసిన గాలి వానతో ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి. వేల రూపాయలు పెట్టి ధాన్యం మీద కప్పేందుకు పట్టాలు తెచ్చిన తీవ్రమైన గాలి ధుమారంతో పట్టాల లేచిపోయి ధాన్యం తడవటంతో ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం పైసా చేతికొచ్చే సమయంలో ప్రతి సారి ఇలా జరగటంతో రైతులు లబోదిబోమంటున్నారు.

## జూలపల్లి నుండి పెద్దపల్లి డబుల్ రోడ్డు నిర్మాణం పనులు మొదలయ్యేది ఎన్నడు..?

జూలపల్లి, ప్రభాతవార్త : జూలపల్లి మండల కేంద్రం నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలని గత పదిసంవత్సరాలుగా ప్రజలు డిమాండ్‌చేస్తున్నప్పటికీ,ప్రజల డిమాండ్ను పట్టించుకోని గత టిఆర్ఎస్ ఎమ్మెల్యేని ఓడించి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీని గెలిపించామని,ప్రస్తుతం వీరు సైతం ఏరు దాటాక తెప్ప తగలేసిన చందంగా డబుల్ రోడ్డు నిర్మాణం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని బిజెపి సీనియర్ నేత అమరగాని ప్రదీప్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.చాలా ఏళ్లుగా పెద్దపల్లి రోడ్డు శిథిలమై ప్రజలు నరకం చూస్తున్నారని,ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎన్నోసార్లు తాము పోరాటాలు చేసి మొరపెట్టుకున్నా కూడా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టడంతో విసిగిపోయిన ఎంతో ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని వీరు కూడా అదే బాటలో నడవడం దారుణమన్నారు. ఎన్నికల ముందు డబుల్ రోడ్ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఇంకా పనులు ప్రారంభం కాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు గడిచిపోతున్నా కూడా జూలపల్లి మండల ప్రధాన సమస్యలు అయిన జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు,అసంపూర్తిగా ఉన్న మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డును పూర్తి చేయకుండా ప్రజలను ఎలా ఓట్లడుగుతారని నిలదీశారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు



కల్లూరు, మే 7, ప్రభాతవార్త: కేంద్ర ఎన్నికల పరిశీలకులు సంజయ్ కోల్టే మంగళవారం చిన్న కోరుకొండి, చెన్నూరు పోలింగ్ కేంద్రాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, రన్నింగ్ వాటర్, ర్యాంప్ సౌకర్యం, విశాలమైన వాతావరణం తదితర సౌకర్యాలను పరిశీలించారు. మే 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలలో పాల్గొనే సిబ్బందికి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట ఎంపిడిఓ చంద్రశేఖర్, సెక్టోరియల్ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా అధికారి



కల్లూరు, మే 7, ప్రభాతవార్త: కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిని డాక్టర్ ప్రమీల ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిన్న పిల్లల విషయంలో టీకాల విషయంలో వంద



శాతం పూర్తి చేయాలని, వ్యాక్సినేషన్ సమయంతో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. వ్యాక్సినేషన్ ప్రక్రియను ఎప్పటికప్పుడే ఆన్‌లైన్ ఏచేసి పొందుపరచాలని సిబ్బందికి సూచించారు. వ్యాక్సినేషన్ కేంద్రంలో



పరికరాల నిర్వహణను పరిశీలించి పలు జాగ్రత్తలను సూచనలు చేశారు. అనంతరం ఆశా వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వైద్యాధికారి నవ్యకాంత్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# తవ్వేయ్..అమ్మేయ్..

-ఊరుగొండ చెరువులో జోరుగా తవ్వకాలు


-టిప్పర్ మట్టి రూ.10వేలకు విక్రయం

-కన్నెత్తిచూడని ఇరిగేషన్,మైనింగ్ అధికారులు



పరకాల-ప్రభాతవార్త

చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్న చందంగా ఉంది నల్లమట్టి దళారుల తీరు.వ్యవసాయ రంగం పేరు చెప్పి రైతుల పంట చేకు అవసరమయ్యే నల్లమట్టిని చెరువుల నుండి తీసూనత అక్రమంగా అమ్ముకుంటున్నారు.ఇదంతా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.దీంతో తమకు అడ్డు అదుపు లేదంటూ ప్రతినత్యం పదుల సంఖ్యలో చెరువు మట్టిని భారీ టిప్పర్లతో తరలిస్తున్నారు.పరకాల నియోజకవర్గంలోని దామెర మండలంలోని పసరగొండ, ఊరుగొండ గ్రామంలోని చెరువుల నుండి నల్లమట్టిని తీస్తూ ఒక్కో టిప్పర్‌కు 10 నుండి 12వేల వరకు వసూలు చేస్తూ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారు.రెవెన్యూ అధికారుల అండదండలతో వాల్టా చట్టానికి తూట్లు పొడుసూనత మట్టిమాఫియా రెచ్చిపోయి తమ అక్రమ మట్టి దందాను యథేచ్చగా నిర్వహిస్తున్నారు.పసరగొండ, ఊరుగొండ గ్రామాల్లో మట్టి మాఫియా చెరువులు, కుంటల్లో నుండి లక్షలాది రూపాయలు విలువజేసి విలువైన మట్టిని అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ నోట్లో మట్టికొడుతున్నారు.అక్రమ మట్టి దందాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు మట్టి మాఫియాతో కుమ్మకై అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గత రెండు రోజులుగా పగటి వేళల్లో టిప్పర్ల ద్వారా పెద్ద ఎత్తున అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు.పలువురు గ్రామస్తులు సంబందిత రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మట్టి మాఫియాతో కుమ్మక్కు కావడంతోనే అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు



ఆరోపిస్తున్నారు.సంబంధిత అధికారులు మట్టి వ్యాపారులకు పుష్కలంగా అండదండలు అందిస్తూ సంపూర్ణంగా సహకరిస్తున్నారని బాహాటంగా పేర్కొంటున్నారు.ఇతరులు ఎవరైనా మట్టి తరలిస్తున్నారనే సమాచారాన్ని అధికారులకు అందజేస్తే దానిని ఆసరగా చేసుకుని మట్టి వ్యాపారులతో బేరసారాలకు దిగి వారితో సెటిల్‌మెంట్‌లు కూడా చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.చెరువులను పరిరక్షించాల్సింది పోయి,అందులో నుండి అక్రమంగా మట్టి తవ్వకాలను అడ్డుకోవాల్సిన సోయి లేకపోగా వారికి వంతపాడటం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయని అధికారులకు మాముళ్లు సైతం అందుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.చెరువులను పరిరక్షించాల్సిన అధికారులే డబ్బులకు దాసోహం అంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు.ఇష్టారాజ్యంగా చేపడుతున్న మట్టి తవ్వకాలతో ఇబ్బందులు ఏర్పడుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడంలోని ఆంతర్యమేమిటని ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.అధికారుల అవినీతి పరాకాష్టకు చేరడంతోనే మట్టి మాఫియా రెచ్చిపోయి తమ అక్రమ మట్టి దందాను అడ్డూఅదుపు లేకుండా దర్జాగా నిర్వహించుకుంటున్నారని అంటున్నారు. లంచాలు తినమరిగిన అధికారులు ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకుని ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న మట్టి తవ్వకాలను అడ్డకోని అక్రమార్కులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**వెంచర్లకు తరలింపు..** మట్టి వ్యాపారులు రియల్ ఎస్టేట్ వెంచర్ నిర్వాకులతో ఒప్పందం కలుసుకొని భారీగా మట్టిని సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఎలాంటి అనుమతుల్లేకుండా మట్టిని తోడేస్తున్న ఘటనలు ఇప్పుడు నియోజకవర్గంలో కొకొల్లలున్నాయి.ముఖ్యంగా హనుమకొండ-పరకాల జాతీయ రహదారికి ఇరువైపులా ఇటీవల వెలసిన వెంచర్లలో ఈ మట్టితో రోడ్లు వేయడం,చదును చేయడం చేస్తున్నారు.దామెర మండలం ఊరుగొండచ ఒగ్లాపూర్ ప్రాంతాల్లో ఫామ్ ల్యాండ్,రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఈ మట్టిని తరలిస్తూ లక్షలు సంపాదిస్తున్నారు.

# హోం ఓటింగ్‌లో 32 ఓట్లు పోలింగ్ : తహశీల్దార్

నర్సింహులపేట,మే 7, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లోని వృద్దులు,దివ్యాంగులు 32మంది హోం ఓటింగ్‌లో తమతమ ఓట్లను వినియోగించుకున్నట్లు స్థానిక తహశీల్దార్ నాగరాజు తెలిపారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ...మండంలోని వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన వృద్దులు,దివ్యాంగులు హోం ఓటింగ్ వేయడానికిగాను 33మంది ధరఖాస్తు చేసుకోగా అందులో 32మంది ఓటు హక్కును వినియోగించుకోగా,01 మాత్రము గైరాజరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీను,ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు,బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ



నర్సింహులపేట, మే 7, ప్రభాతవార్త

మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కలుగూరి శ్రీరాములు ఇటీవల మృతి చెందటంతో కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ మండల అధ్యక్షులు గుండగాని వెంకన్న మృతుని కుటుంబాన్ని పరమార్శించి కుటుంబానికి 50కేజిల బియ్యంను అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విఫ్ డాక్టర్ రాంచంద్రనాయక్ సహకారంతో పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్,మాజీ సర్పంచ్ వెంకన్న, వెంకటనర్సు ,యాదగిరి, ఎల్లయ్య, శంకర్, మల్లయ్య, జనార్దన్,శ్రీనివాస్‌రెడ్డి,సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఏఈ

నర్సింహులపేట, మే 7, ప్రభాతవార్త



ప్రస్తుతం వాతావరణ మార్పులతో విపరీతమైన గాలులతోపాటు ఆకాల వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ వినియోగదారులు తమతమ విద్యుత్ కనెక్షన్లు,విద్యుత్ వైర్లపట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఏఈ పాండు సూచించారు.మంగళవారం విలేక రులతో మాట్లాడుతూ....గ్రామాల్లో ఏ విదమైన విద్యుత్ సమస్యలు తలెత్తినా వెంటనే తమకు కానీ,తమ కార్యాలయానికి గానీ ఫోన్‌చేసి సమాచారం అందించాలన్నారు.విద్యుత్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారని తెలిపారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం


# మజ్జిగతో దాహోర్తిని తీర్చుకోండి



నేలకొండపల్లి, మే 7 ప్రభాతవార్త:

వేసవికాలం దృష్ట్యా ప్రజలు మజ్జిగ త్రాగి దాహోర్తిని తీర్చుకోవాలని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు వెల్లడించారు. నేలకొండపల్లి లోని ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచ్ ముందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం మంగళవారం నాటికి పదిహేనవ రోజుకు చేరింది. ఈరోజు దాత యలమద్ది లెనిన్ కుమారుడు యలమద్ది అర్జున్ పుట్టినరోజు సందర్బంగా వారి చేతుల మీదుగా మజ్జిగ పంపిణీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ కోశాధికారి దండా రవీంద్రబాబు, సభ్యులు దేవరశెట్టి లక్ష్మణరావు, వల్లంచెట్ల భాస్కరరావు, చారీ, పచ్చ తిరుపతయ్య, చావ గణపతిరావు, రేలా నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గడ్డివాము దగ్ధం: రూ.25 వేల నష్టం



కామేపల్లి, మే 7 ప్రభాతవార్త:

గడ్డివాము దగ్ధమై రూ.25 వేల మేర నష్టం వాటిల్లిన సంఘటన కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.రైతు కుసపు కృష్ణయ్య వేసవిలో పశువుల మేత కొరకు నిల్వ ఉంచిన వరిగడ్డి వాము సమీప రైతులు చేల్లో చెత్త కాల్చివేస్తుండగా ప్రమాదవశాత్తు ఆ మంటలు గడ్డివాముకు అంటుకోవడంతో దగ్ధమైంది.దీంతో బాధిత రైతు ఆందోళన చెందుతున్నారు.నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని ఆయన కోరారు.

# ఈదురు గాలులతో భారీ వర్షం

కామేపల్లి, మే 7 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో మంగళవారం బలమైన ఈదురుగాలు, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది.మధ్యాహ్నం మూడు గంటల వరకు దంచికొట్టిన ఎండకు, ఉక్కపోతకు ప్రజలు ఉక్కిరిబిక్కిరయారు.ఒక్కసారిగా వర్షం కురవడం వాతావరణం చల్లబడటంతో కాస్త ఉపశమనం పొందారు.ఈదురు గాలులకు రహదారులకు ఇరువైపుల ఉన్న భారీ వృక్షాలు సైతం నేలకూలాయి.విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.దీంతో అంధకారంలో ప్రజలు అవస్థలు పడ్డారు.పేదల పూరిళ్ల పైకప్పులు,రేకులు లేచిపోయాయి.

# ఖమ్మంలో సినీ హీరో విక్టరీ వెంకటేష్ రోడ్‌షో





### రోడ్‌షోకు విశేష స్పందన
### హస్తం గుర్తుకు ఓటు వేయండి
### రఘురామిరెడ్డిని గెలిపించాలి
### ఓటర్లకు పిలుపునిచ్చిన విక్టరీ వెంకటేష్

**ఖమ్మం ప్రభాతవార్త:** ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రముఖ సినీ హీరో విక్టరీ వెంకటేష్ ఓటర్లకు పిలుపునిచ్చారు. తన వియ్యంకుడు ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపుకోసం వెంకటేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఖమ్మంలో మంగళవారం రోడ్‌షో నిర్వహించారు. ఖమ్మం మయూరి సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ రోడ్‌షో పాత బస్టాండ్ మీదుగా వైరా రోడ్ జెడ్పీ సెంటర్, ఇల్లందు క్రాస్‌రోడ్ మీదుగా కొనసాగింది. జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డ వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో వెంకటేష్ మాట్లాడారు. సింగిల్ హ్యాండ్ రఘురాంరెడ్డి అంటూ అభిమానులను, ఓటర్లను హుషారెత్తించారు. గణేష్ సినిమాలో ప్రదర్శించిన సన్నివేశాలను కొన్ని ఆయన అభిమానులతో సింగిల్ హ్యాండ్ గణేష్ అంటూ అభిమానుల్లో హుషారు రేకెత్తించారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బ్యాలెట్ పేపర్‌లోని 3వ నెంబర్‌పై ఉన్న హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ రోడ్‌షోకు అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. కార్యకర్తలు, అభిమానులు డాన్సులతో హోరెత్తించారు. రోడ్డుకు ఇరువైపులా భవనాలపై ప్రజలు భారీగా ఉండి తన అభిమాన నటుడు వెంకటేష్‌ను చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఎటువంటి ఆవాంతరాలు తలెత్తకుండా ఖమ్మం పోలీసులు ముందస్తుగా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ రోడ్‌షోలో రాష్ట్ర రెవిన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘు రాంరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారా యణ, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నగర అధ్యక్షులు జావెద్, సిపిఐ, సిపియం పార్టీలకు చెందిన నేతలు పలువురు మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## 'హస్తం' వస్తేనే అభివృద్ధి
### - బూటకపు మాటలు నమ్మి మోసపోకండి
### - సినీ హీరో విక్టరీ వెంకటేష్



**కొత్తగూడెం, మే 7 - ప్రభాతవార్త:** "మీ ముందు ఒక చంటిలా... బొబ్బిలి రాజా... లక్ష్మీలా... తులసీలా... ఒక పెళ్లికాని ప్రసాద్‌లా వచ్చాను... మీ ముందుకు సినిమాలో అలరించడానికి వచ్చాను కానీ ఇప్పుడు... మాత్రం ఎన్నికల ప్రచారం కోసమే వచ్చాను. రఘురామిరెడ్డిని గెలిపించాలని కోరారు. అందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి, అది మీ హక్కు, మీ బాధ్యత. నా బిడ్డను ఎలా చూసుకుంటున్నారో ఈ నియోజకవర్గాన్ని కూడా అలానే చూసుకుంటారు... మీ ఓటు తప్పక కాంగ్రెస్ పార్టీకి వేయాలని కోరారు. రాష్ట్రంలోనే ఖమ్మం ఉమ్మడి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలబెడతారని అన్నారు. బూటకపు మాటలు నమ్మి మోసపోకండి... మనకు మంచి జరగాలంటే హస్తం గుర్తునే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రేణుకా చౌదరి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డి, కోనేరు సత్యనారాయణ, ఎమ్మెల్యేలు, జెడ్పీ ఛైర్మన్, ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన పూర్తి చేయాలి

### రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్






**ఖమ్మం, మే 7, ప్రభాతవార్త:** పోలింగ్ కేంద్రాల కనీస సౌకర్యాల కల్పన పనులు ఈ నెల 10లోగా పూర్తి చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడివోలు మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా పోలింగ్ పార్టీలు , పోలింగ్ కేంద్రాలకు ఒక రోజు ముందుగానే చేరుకుంటాయని, అందుకు వీలుగా ఈనెల 10లోగా మంజూరు పనులన్నీ పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 438 పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు రూ.13.50కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కోపాఠశాలకు రూ.25 నుండి 50వేలు అడ్వాన్స్‌గా ఇచ్చామన్నారు. ఎంపిడివోలకు రూ.లక్ష చొప్పున నిధులు విడుదల చేశామన్నారు. ఎంపిడివోలు పనుల పూర్తికి బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో కొత్తగా టాయిలెట్ కమ్ బాత్రూంల నిర్మాణాలకు మంజూరులు ఇచ్చినట్లు ఇట్టి పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. గత ఎన్నికల్లో పోలింగ్ సిబ్బందికి నీటి అవసరాలకు సంపలు లేని పాఠశాలలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసినట్లు అట్టి ఇబ్బందులు కలగకుండా ఆయా పాఠశాలల్లో సంపల నిర్మాణాలకు మంజూరులు ఇచ్చామని అట్టి పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఎస్టీఎఫ్, సిడిఎఫ్‌ల క్రింద చేసిన మంజూరు పనులు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది సౌకర్యాలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, డిఇవో సోమశేఖర శర్మ, జెడ్పిసిఈవో వినోద్, డిపిఓ హరికిషన్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివకుమార్, పిఆర్ఎస్ఇ చంద్రమౌళి, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, విద్యాశాఖ ఇఇ నాగేశం, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ,పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు పకడ్బందీగా నమోదు
### - పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**క్రైం ఖమ్మం, మే 7, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా సైబర్ పోలీస్ స్టేషన్‌లో చేస్తున్న ఫిర్యాదులు పకడ్బందీగా నమోదుకు శ్రీకారం చుట్టాలని తద్వారా ప్రజలకు సత్వర న్యాయం జరుగుతుందని పోలీస్ కమీసనర్ సునీల్‌దత్ మంగళవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పెట్టుబడులు - అధిక లాభాలు అంటూ ఆన్‌లైన్ ట్రేడింగ్ ముసుగులో సైబర్ కేటుగాళ్లు వేసే వలలో పడి మోసపోవద్దని ఇటీవల ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట లక్షల రూపాయలు పైగా మోసపోయారని పలువురు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లలో చేస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమీషనర్ సూచించారు. అపరిచిత లింక్‌లు, వెబ్‌సైట్లు, అప్లికేషన్స్, మెసేజ్‌లను నమ్మకూడదని తెలిపారు. ఈ తరహా సైబర్ మోసానికి గురైతే సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ వెంటనే 1930కి కాల్ చేయడం లేదా సైబర్ క్రైం.గౌట్.ఇన్‌లో రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు. పార్ట్‌టైమ్ జాబ్స్ పేరుతో టాస్క్‌లుపూర్తి చేస్తే డబ్బులు ఇస్తామంటూ నమ్మబలుకుతున్నారు. ఈ విధానంలో తొలుత కొంత మొత్తాన్ని పెట్టి, ఏదైనా టాస్క్ చేయమని చెబుతారు. అది కూడా వీడియోకు లైక్ చేయడం లేదా వాట్సాప్,ఇన్‌స్టాలో ఏదైనా అకౌంట్‌ను ఫాలో చేయడం లాంటి సింపుల్ టాస్క్‌లు ఉంటాయి. దీంతో ప్రజలు దీనికి త్వరగా ఆకర్షితులవుతున్నారని మొదట డబ్బులు ఇచ్చి భారీగా పెట్టుబడి పెట్టిస్తారు. తీరా చివరికి మొండి చేయి చూపిస్తున్న వారి విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. క్రిప్టో కరెన్సీ ఇంటర్నేషనల్ కంపెనీలో ట్రేడింగ్‌లో లాభాలు పొందవచ్చని సైబర్‌నేరగాళ్లు వెబ్‌సైట్ అప్లికేషన్ ద్వారా బాధితులకు మెసేజ్ చేస్తుంటారని వివరించారు. ఉదాహరణకు నిందితులు బాధితులఖాతాలో రూ.10వేలుజమచేసి పెట్టుబడి పెట్టాలని నమ్మించి తద్వారా లాభాలువచ్చే విధంగా మోసాలకు పాల్పడుతూ ఉంటారాన్నరు. ఇలాంటి విషయాల్లో నమ్మిన బాధితుడు సొంత డబ్బులు భారీగా పెట్టుబడిపెట్టి వాటి లాభాలు విత్ డ్రా చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో లాభం ఎంత వచ్చిందో ఇన్వెస్ట్ కూడా అంత మొత్తం చేయాలని నేరగాళ్లు సూచిస్తూ మోసాల్ని చేస్తున్నారని ఇలాంటి లింకులు, మెసేజ్‌లకు స్పందించి మోసపోవద్దని సూచించారు.

## జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్





**క్రైం ఖమ్మం, మే 7, ప్రభాతవార్త:** పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నాయకన్‌గూడెం చెక్‌పోస్ట్, తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ క్రాస్‌రోడ్‌లో గల జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులను పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ సందర్శించి తనిఖీ చేశారు. ఈ నెల 13వ తేదిన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో డబ్బు మద్యం అక్రమ రవాణా జరగకుండా పోలీస్ సిబ్బంది గట్టి నిఘాఉంచాలని తెలిపారు. సరిహద్దు మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలయ్యేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా తనిఖీల వల్ల సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఎవరైనా నగదును వెంటబెట్టుకొని ప్రయాణాలు చేయాల్సి వస్తే సరైన ఆధారాలు కలిగి ఉండాలని సూచించారు. ఆధారాలు లేనట్లయితే నగదు జప్తు చేస్తారని తెలిపారు.